सत्यमेव जयते

**భారత ప్రభుత్వం**

# బడ్జెట్ 2021-2022


**ఆర్థిక మంత్రి**

**శ్రీమతి నిర్మలా సీతారామన్**


**ప్రసంగం**


**ఫిబ్రవరి 1, 2021**

# అంశాలు

## పార్ట్-ఎ

పేజీ

నంబర్

- ముందు మాట 1
- ఆరోగ్యం మరియు సంరక్షణ 5
- భౌతిక మరియు ఆర్థిక పెట్టుబడులు, మౌలిక వసతులు 7
- ఆకాంక్షాపూరిత భారత్ కు సమ్మిళిత అభివృద్ధి 19
- మానవ వనరుల పునరుజ్జీవం 22
- నవకల్పనలు మరియు పరిశోధన & అభివృద్ధి 23
- కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలన 24
- ఆర్థిక స్థితి 25

## పార్ట్ బి

**ప్రత్యక్ష పన్ను ప్రతిపాదనలు 28**

- వయోవృద్ధులకు ఊరట
- ఆదాయపు పన్ను విధివిధానాల  సమయం తగ్గింపు
- వివాద పరిష్కార కమిటీ ఏర్పాటు
- ఐటిఏటికి ఫేస్ లెస్ విధానం
- ఎన్ఆర్ఐలకు ఊరట
- ఆడిట్ నుంచి మినహాయింపు
- డివిడెండ్ పై ఊరట

- మౌలిక వసతుల రంగంలోకి విదేశీ పెట్టుబడుల ఆకర్షణ
- అఫర్డబుల్ హౌసింగ్/  రెంటల్ హౌసింగ్
- ఐఎఫ్ఎస్ సిలకు పన్ను ప్రోత్సాహకాలు
- రిటర్న్ ల ముందస్తు ఫైలింగ్
- చిన్న ట్రస్ట్ లకు ఊరట
- కార్మిక సంక్షేమం

**పరోక్ష పన్ను ప్రతిపాదనలు** **33**

- జిఎస్ టి
- కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ
- ఎలక్ట్రానిక్ మరియు మొబైల్ ఫోన్ పరిశ్రమ
- ఇనుము, ఉక్కు
- టెక్స్ టైల్
- కెమికల్స్


**(ii)**


- బంగారం మరియు వెండి
- పునరుత్పాదక ఇంధనం
- మూలధన పరికరాలు
- ఎంఎస్ఎంఇ ఉత్పత్తులు
- వ్యవసాయ ఉత్పత్తులు

**అనుబంధాలు**

**పార్ట్ ఎ ప్రసంగం అనుబంధం** **37**

- ఆరోగ్యం, సంరక్షణ - వ్యయం
- ప్రధాన ప్రాజెక్టులు :  రోడ్లు, హైవేలు

- పెట్టుబడుల ఉపసంహరణ/ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ విధానం ముఖ్యాంశాలు
- ఎంఎస్ పి ధరలకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు
- ఎన్ఇపిలో భాగంగా విద్యారంగంలో కార్యక్రమాలు
- అదనపు బడ్జెట్ వనరుల ప్రకటన
  (ప్రభుత్వ సర్వీస్డ్ బాండ్లు, ఎన్ఎస్ఎస్ఎఫ్ రుణాలు, ఇతర వనరులు)

**పార్ట్ బి ప్రసంగం అనుబంధం** **45**
**ప్రత్యక్ష పన్నులు**
**పరోక్ష పన్నులు**

# ***బడ్జెట్ 2021-2022***

## ***ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రసంగం***

## **ఫిబ్రవరి 1, 2021**

గౌరవ అధ్యక్షా,

2021-2022 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు సభ ముందుంచుతున్నాను.

***ప్రవేశిక***

1. అధ్యక్షా, గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని వాతావరణంలో బడ్జెట్ రూపొందించే ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. దేశంలో లేదా దేశంలోని ఏదైనా ఒక ప్రాంతంలో వైపరీత్యాలు సంభవించడం సాధారణం. కాని 2020 సంవత్సరం మొత్తాన్ని కుదిపివేసిన కోవిడ్-19 మహమ్మారి అందరినీ ప్రభావితం చేసింది.

2. నేను  2022-21 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదించిన సమయానికి అప్పటికే మాంద్యం విస్తరించి ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గతంలో ఎన్నడూ ఎరుగని తిరోగమనంలోకి జారుకుంటుందని ఊహించనైనా లేదు.

3. మన దేశ ప్రజలు కూడా ఈ అసాదారణమైన ఆరోగ్య సంక్షోభం ప్రభావానికి సన్నిహితులు, బంధుమిత్రులను కోల్పోతారని, తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కొంటారని మనం ఊహించనైనా లేదు.

4. లాక్ డౌన్ విధించకపోయి ఉంటే ఏర్పడే రిస్క్ చాలా భారీగా ఉండేది. మూడు వారాల సంపూర్ణ లాక్ డౌన్ ప్రకటించిన 48 గంటల వ్యవధిలోనే ప్రధానమంత్రి రూ.2.76 లక్షల కోట్ల విలువతో ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని ప్రకటించారు. నెలల తరబడి 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు, 8 కోట్ల మందికి ఉచితంగా వంటగ్యాస్ సరఫరా చేయడం;  40 కోట్ల మంది రైతులు, మహిళలు, వయో వృద్ధులు, పేదలు, అవసరంలో ఉన్న వారికి ప్రత్యక్ష నగదు బదిలీ ఈ పథకం కింద అమలు జరిగాయి.

5. భారీ సంఖ్యలో పౌరులు ఇళ్లకే పరిమితం అయినప్పటికీ పాలు, పళ్లు సరఫరా చేసే వారు;  ఆరోగ్య, పారిశుధ్య కార్మికులు;  ట్రక్కు డ్రైవర్లు, రైల్వే, రవాణా కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు, అన్నదాతలు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, సాయుధ దళాల సిబ్బంది అందరూ, ఏ క్షణాన వైరస్ సోకుతుందో అనే తీవ్ర ఆందోళనల నడుమ ఎప్పటివలెనే తమ విధులకు వెళ్లాల్సివచ్చింది. మేం దీనిని గుర్తించి కీలకమైన నెలల్లో జాతి మౌలిక అవసరాల కోసం తమ పనులు, విధులు నిర్వర్తించిన వారిలో ప్రతీ ఒక్కరికీ ఈ పవిత్రమైన సభ అందరి తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను.

6.  అధ్యక్షా, ప్రజల సంక్షేమం కోరి గౌరవ పార్లమెంటు సభ్యులు, రాష్ట్రాల చట్టసభల సభ్యులు తమ వేతనాలు విరాళంగా ఇచ్చారు.

7. ప్రభుత్వం 2020 మే నెలలో ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజి (ఎఎన్ బి 1.0) ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన రికవరీ ఏడాది మొత్తం కొనసాగేలా చూసేందుకు మరో రెండు ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజిలు (ఎఎన్ బి 2.0, ఎఎన్ బి 3.0) ప్రకటించాం. ఆర్థిక రంగాన్ని ఉత్తేజితం చేయడానికి ఆర్ బిఐ తీసుకున్న చర్యలు సహా మొత్తం అన్ని ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజిల మొత్తం ఆర్థిక ప్రభావం రూ.27.1 లక్షల కోట్లుంటుంది. జిడిపిలో 13 శాతం కన్నా ఇది ఎక్కువ.

8. ఒక ప్రభుత్వంగా మేం పరిస్థితిని నిరంతరం గమనిస్తూ సానుకూల చర్యలతో స్పందించాం. ప్రధానమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం సమాజంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలు, దళితులు, గిరిజనులు, వయో వృద్ధులు, వలస కార్మికులు, బాలల సహాయానికి వనరులు ఉపయోగపడేలా చేసింది. పిఎంజికెవై, మూడు ఎఎన్ బి ప్యాకేజిలు, ఆ తర్వాత చేసిన పలు ప్రకటనలు ఐదు మినీ బడ్జెట్లతో సమానం.

9. ఆత్మనిర్భర్ ప్యాకేజిలు వ్యవస్థాత్మక సంస్కరణల వేగాన్ని పెంచాయి. ఎంఎస్ఎంఇల పునర్నిర్వచనం, గనుల రంగం వాణిజ్యీకరణ, వ్యవసాయ, కార్మిక సంస్కరణలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఒక జాతి-ఒక రేషన్ కార్డు, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం వంటివన్నీ ఈ కాలంలో చేపట్టిన విశేషమైన సంస్కరణలు. ఫేస్ లెస్ గా ఆదాయపు పన్ను అసెస్ మెంట్, డిబిటి, ఆర్థిక సమ్మిళితత్వం ఇతర చర్యలు.

10. ఇప్పుడు భారతదేశంలో రెండు వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. కోవిడ్-19 నుంచి భారత పౌరులకు రక్షణ కల్పించడానికే కాదు, 100కి పైగా దేశాల ప్రజలకు రక్షణ కల్పించేందుకు కూడా అవి ఉపయోగపడుతున్నాయి. మరో రెండు లేదా ఎక్కువ వ్యాక్సిన్లు కూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయి.

11. మన శాస్త్రవేత్తలకు ఘనతను ఆపాదించి వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ గౌరవ ప్రధానమంత్రి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు ప్రదర్శించిన శక్తికి, అవిశ్రాంత కృషికి మనం ఎప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగానే ఉంటాం.

12. కోవిడ్-19పై పోరాటం 2021లో కూడా కొనసాగుతుందని అందరికీ హామీ ఇస్తున్నాం.

13. రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత సంభవించినట్టుగానే కోవిడ్ అనంతర ప్రపంచంలో కూడా రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక బంధాలు మారబోతున్నాయనేందుకు సంకేతాలు వెలువడుతున్నాయి. భారతదేశం భరోసా, ఆశలు కల్పించే భూమి అని చాటి చెప్పే చారిత్రక శకం ఇది.

***"విశ్వాసం ఉదయాన్ని స్వాగతించే విహంగం. ఇంకా చీకట్లు ముసురుకున్న ఉదయపు వేళ కూస్తుంది".***

*- రబీంద్రనాథ్ ఠాగూర్*

*(ఫైర్ ఫైల్స్ - అఫోరిజమ్స్ నుంచి సేకరణ)*

14. ఇదే స్ఫూర్తితో నేను ఇటీవల మన భారత క్రికెట్ టీమ్ ఆస్ట్రేలియాలో సాధించిన అద్భుత విజయాన్ని పురస్కరించుకుని క్రికెట్ ను అభిమానించే దేశంగామనం పొందిన ఆనందాన్ని గుర్తు చేయకుండా ఉండలేకపోతున్నాను. అది మన ప్రజలందరిలోనూ గల అద్భుతమైన లక్షణాలను ప్రత్యేకించి శ్రమించి విజయం సాధించాలన్న యువతలోని అపారమైన కోరికను మనకు గుర్తు చేసింది.

15. ఈ రోజున ప్రపంచంలో అతి తక్కువ మరణాల రేటు పది లక్షల జనాభాకు 112, అతి తక్కువ యాక్టివ్ కేసులు 10 లక్షల జనాభాకు 130 గల దేశం భారత్ అని గణాంకాలు తెలుపుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో మనం చూస్తున్న రికవరీకి ఇదే పునాది వేసింది.

16. ఈ బడ్జెట్ ఈ దశాబ్ది తొలి బడ్జెట్. అంతే కాదు తొలి డిజిటల్ బడ్జెట్. మీ అందరి మద్దతుతోనే ఇది సాధ్యమయింది.

17. దేశచరిత్రలో ఇప్పటి వరకు మూడు సందర్భాల్లోనే తిరోగమనం అనంతరం బడ్జెట్ ప్రతిపాదన జరిగింది. భారతదేశానికే ప్రత్యేకమైన స్థితిగతులే ఆ తిరోగమనాలకు కారణం.

కాని ఈ సారి తిరోగమనం పలు ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలకు వలెనే ప్రపంచ మహమ్మారి కారణంగా ఏర్పడింది.

18. ఆర్థిక వ్యవస్థ తిరిగి కుదుటపడేందుకు మా ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని, అందుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని నేను నమ్మకంగా చెబుతున్నాను. మన ఆర్థిక వ్యవస్థ సమయానికి అనుగుణంగా స్పందించి సుస్థిర వృద్ధికి అవసరం అయిన వేగాన్ని అందుకునేందుకు దోహదపడే అవకాశాన్నింటినీ ఈ బడ్జెట్ కల్పిస్తుంది.

19. దేశ చరిత్రలో ఎన్నో కీలకమైన మైలు రాళ్లు నెలకొల్పిన సంవత్సరం 2021. వాటిలో కొన్నింటిని నేను ప్రస్తావిస్తున్నాను. అవి- 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం; గోవా మన అధీనంలోకి వచ్చి 60 సంవత్సరాలు పూర్తి; 1971లో జరిగిన భారత-పాకిస్తాన్ యుద్ధం అర్ధశతాబ్ది; స్వతంత్ర భారతంలో 8వ జనాభాలెక్కలు ప్రారంభమయ్యే సంవత్సరం; బ్రిక్స్ అధ్యక్షత మళ్లీ లభించబోతున్న సంవత్సరం; చంద్రయాన్-3 జరగనున్న సంవత్సరం; హరిద్వార్ మహాకుంభ సంవత్సరం.

20. గౌరవ అధ్యక్షా, బడ్జెట్ పార్ట్ ఎ ప్రారంభించడానికి ముందు ఏకాంతంగా ఉండడం, సామాజిక దూరం పాటించడం వంటి నియమాలు ఎంత కష్టమో తెలిసిన దానను కావడం వల్ల సంక్షోభ సమయంలో ఒక్కటిగా నిలిచి ప్రభుత్వానికి ఆ తరహా మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియచేసేందుకు ఒక క్షణం గడపాలనుకుంటున్నాను. అది ఎన్నో విధాలుగా అందరినీ కష్టానికి గురి చేసింది. నిస్సందేహంగా దేశ చరిత్రలోనే మన భౌతిక, మానసిక స్థితిని దారుణంగా దెబ్బ తీసిన సంవత్సరంలో ప్రజలందరూ చూపిన ఆత్మనిగ్రహ శక్తికి వారందరికీ శిరసు వంచి అభివాదం చేస్తున్నాను.

## పార్ట్ ఎ

21. పార్ట్ ఎలో నేను ఆత్మనిర్భర్ భారత్ విజన్ ఆవిష్కరించబోతున్నాను.

22. ఇప్పుడు ఆత్మనిర్భరత ఒక ఆలోచన. ప్రాచీన భారతదేశం స్వయం సమృద్ధి గల దేశం. ప్రపంచంలో వ్యాపార కేంద్రం.

23. తమ సామర్థ్యాలు, నైపుణ్యాలపై సంపూర్ణ విశ్వాసం ఉన్న 130 కోట్ల మంది భారతీయుల భావోద్వేగమే ఆత్మనిర్భర్ భారత్.

24. మనం ఇప్పటికే జి-20, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ సమూహాల్లో భాగంగా ఉన్నాం. భారతదేశం చేసిన కృషి కారణంగానే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడేందుకు కృషి చేసే సంకీర్ణం, అంతర్జాతీయ సోలార్ అలయెన్స్ ఇప్పుడు వాస్తవం అయ్యాయి.

25. పార్ట్ ఎలోని ప్రతిపాదనలన్నీ జాతికి తొలి ప్రాధాన్యం, రైతుల ఆదాయాలు రెట్టింపు, శక్తివంతమైన మౌలిక వసతులు, ఆరోగ్యవంతమైన భారత్, సత్పరిపాలన, యువతకు అవకాశాల కల్పన, అందరికీ విద్య, మహిళల సాధికారత, సమ్మిళిత వృద్ధి సంకల్పాన్ని మరింత బలోపేతం చేసేవే.

26. అంతే కాదు, 2015-16 సంవత్సరపు బడ్జెట్ నుంచి మేం ప్రకటించిన 13 హామీల సత్వర అమలు ఫలించి మన 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం అమృత్ మహోత్సవ్ 2022 నాటికి సాకారం కానున్నాయి. అవి కూడా ఆత్మనిర్భరత విజన్ లోనూ ప్రతిధ్వనించాయి.

27. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న 2021-2022 బడ్జెట్ ప్రతిపాదనలు 6 మూల స్తంభాలపై నిర్మాణం అయ్యాయి.

i. ఆరోగ్యం, సంక్షేమం
ii. భౌతిక, ఆర్థిక మూలధనం, మౌలిక వసతులు
iii. ఆకాంక్షాపూరిత భారత్ కోసం సమ్మిళిత వృద్ధి
iv. మానవ వనరుల పునర్నిర్మాణం
v. ఇన్నోవేషన్, ఆర్ అండ్ డి
vi. కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలన

## *1. ఆరోగ్యం, సంక్షేమం*

28. మొత్తం మీద ఈ బడ్జెట్ లో ఆరోగ్య మౌలిక వసతులపై పెట్టుబడులు విశేషంగా పెంచినట్టు నేను చెప్పాలనుకుంటున్నాను. ప్రగతిశీలకంగా సంస్థలు మరింతగా వాటిని ఉపయోగించుకున్న కొద్ది మరింతగా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం.

29. ఆరోగ్యం విషయంలో సంపూర్ణమైన దృక్పథం ప్రకటిస్తూ మూడు విభాగాలను మేం పటిష్ఠం చేయనున్నాం : నివారణ, చికిత్స, సంరక్షణ.

### *ఆరోగ్య వ్యవస్థలు*

30. ఇందుకు దీటుగా పిఎం ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్ యోజన పేరిట మేం ఆరు సంవత్సరాల్లో రూ.64,180 కోట్ల పెట్టుబడితో కేంద్ర స్పాన్సర్ షిప్ లో కొత్త స్కీమ్ ప్రారంభించనున్నాం. ప్రాథమిక, సెకండరీ, టెర్షియరీ స్థాయిలో సామర్థ్యాల అభివృద్ధికి ఇది దోహదపడుతుంది. అందుబాటులో ఉన్న జాతీయ సంస్థలను బలోపేతం చేస్తుంది. కొత్త సంస్థలను సృష్టించింది. కొత్త దిశ కల్పిస్తుంది. కొత్త, వర్ధమాన వ్యాధులకు చికిత్సలు కనుగొంటుంది.

ఇప్పటికే జాతీయ స్థాయిలో అమలు జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమానికి అదనం ఇది. ఈ స్కీమ్ కింద ప్రధాన చొరవలు ఇలా ఉంటాయి.

a. 17,788 గ్రామీణ, 11,024 పట్టణ ఆరోగ్య, సంక్షేమ కేంద్రాలకు మద్దతు
b. అన్ని జిల్లాల్లోనూ సమగ్ర ప్రభుత్వ ఆరోగ్య లాబ్ ల ఏర్పాటు; 11 రాష్ట్రాలు, 3382 బ్లాక్ లలో ప్రభుత్వ ఆరోగ్య యూనిట్ల ఏర్పాటు
c. 602 బ్లాక్ లు, 12 కేంద్ర సంస్థల ప్రాంగణంలో క్రిటికల్ కేర్ ఆస్పత్రి బ్లాక్ ల ఏర్పాటు

d. వ్యాధుల నివారణ జాతీయ కేంద్రం (ఎన్ సిడిసి), దాని 5 ప్రాంతీయ శాఖలు, 20 మెట్రోపాలిటన్ గూఢచర్య యూనిట్ల పటిష్ఠత

e. ప్రజారోగ్య లాబ్ లు అనుసంధానం చేయడానికి అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ఆరోగ్య సమాచార పోర్టల్ విస్తరణ

f. 32 విమానాశ్రయాలు, 11 నౌకాశ్రయాలు, 7 భూ ప్రవేశ కేంద్రాల్లోని ఎంట్రీ పాయింట్లలో ప్రస్తుతం ఉన్న 33 ప్రస్తుత ప్రభుత్వ ఆరోగ్య యూనిట్ల పటిష్ఠత, 17 కొత్త ప్రభుత్వ ఆరోగ్య యూనిట్ల ఏర్పాటు

g. 15 ఆరోగ్య ఎమర్జెన్సీ ఆపరేషన్ కేంద్రాలు, 2 మొబైల్ ఆస్పత్రుల ఏర్పాటు

h. ఒక ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించిన ప్రాంతీయ పరిశోధన వేదిక నిర్వహణలో ఒక ప్రాంతీయ పరిశోధన కేంద్రం, 9 బయో సేఫ్టీ లెవెల్ III లేబరేటరీలు , 4 నేషనల్ ఇన్ స్టిట్యూట్స్ ఆఫ్ వైరాలజీ - నాలుగు జాతీయ సంస్థల ఏర్పాటు

***పోషకాహారం***

31. పోషకాహారం, డెలివరీ, ఔట్ రీచ్, ఔట్ కమ్ పటిష్ఠపరచడంతో పాటు అనుబంధ పోషకాహార కార్యక్రమం, పోషణ్ అభియాన్ విలీనం చేసి కొత్తగా మిషన్ పోషణ్ 2.0 ప్రారంభిస్తాం. దేశంలోని 112 ఆకాంక్షాపూరిత జిల్లాల్లో పోషకాహారం మెరుగుపరిచే సమగ్ర వ్యూహం ప్రారంభిస్తాం.

***సార్వత్రిక నీటి సరఫరా***

32. స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం, స్వచ్ఛ పర్యావరణం సార్వత్రిక ఆరోగ్య సాధనకు తప్పనిసరి అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పదేపదే నొక్కి చెబుతూ వచ్చింది.

33. ఈ కృషికి మద్దతుగా కొత్తగా జల్ జీవన్ మిషన్ (అర్బన్) ప్రారంభిస్తాం. మొత్తం 4,378 పట్టణ స్థానిక సంస్థల్లోని 2.86 కోట్ల ఇళ్లకు సార్వత్రిక నీటి సరఫరా కింద నీటి కనెక్షన్లు

ఇవ్వడం జరుగుతుంది. అలాగే 500 అమృత్ నగరాల్లో ద్రవ వ్యర్థపదార్థ శుద్ధి యూనిట్లు ఏర్పాటు చేస్తాం. రూ.2,87,000 కోట్ల పెట్టుబడితో 5 సంవత్సరాల కాలపరిమితిలో వీటిని అమలుపరుస్తాం.

*స్వచ్ఛ భారత్, స్వస్థ భారత్*

34. అర్బన్ భారతంలో మరింత స్వచ్ఛత సాధించడం లక్ష్యంగా సంపూర్ణ మల వ్యర్థాల నిర్వహణ, వ్యర్థ జలాల శుద్ధి, వ్యర్థపదార్థాలు వేరు చేసే పనుల అప్పగింత, ఏకకాల వినియోగ ప్లాస్టిక్ తగ్గింపు, నిర్మాణ ప్రాంతాల్లో కూల్చివేత కార్యకలాపాలు, బయో రెమిడియేషన్ వంటి కార్యకలాపాల ద్వారా ఏర్పడే వ్యర్థాల నుంచి వచ్చే కాలుష్యాన్ని నివారించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోనున్నాం. ఇందుకోసం 2021-2026 సంవత్సరాల మధ్య ఐదేళ్ల కాలంలో రూ.1,41,678 కోట్ల పెట్టుబడితో అర్బన్ స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అమలుపరచబోతున్నాం.

*స్వచ్ఛ వాయువు*

35. నానాటికీ పెరిగిపోతున్న వాయుకాలుష్య సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి 10 లక్షలకు పైగా జనాభా గల 42 పట్టణ కేంద్రాలకు బడ్జెట్ లో రూ.2217 కోట్లు కేటాయించతలపెట్టినట్టు నేను ప్రతిపాదిస్తున్నాను.

*స్క్రాపింగ్ విధానం*

36. పాత, కాలం చెల్లిపోయిన వాహనాలు రోడ్లపై తిరగడాన్ని నిరోధించేందుకు స్వచ్ఛంద వాహన స్క్రాపింగ్ విధానం మేం ప్రత్యేకంగా ప్రకటిస్తున్నాం. ఇంధన సామర్థ్యం, పర్యావరణ మిత్ర వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు తద్వారా వాహన కాలుష్యాన్ని, ఆయిల్ దిగుమతి బిల్లును తగ్గించేందుకు ఈ చర్య దోహదపడుతుంది. వ్యక్తిగత వాహనాలైతే 20 సంవత్సరాలు, వాణిజ్య వాహనాలైతే 15 సంవత్సరాల అనంతరం ఆటోమేటెడ్ ఫిట్ నెస్

కేంద్రాల్లో ఫిట్ నెస్ పరీక్షలకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ స్కీమ్ వివరాలను సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా ప్రకటిస్తుంది.

***వ్యాక్సిన్లు***

37. భారతదేశంలోనే తయారైన న్యూమోకోకల్ వ్యాక్సిన్ ప్రస్తుతం 5 రాష్ట్రాలకు మాత్రమే అందించడం జరిగింది. దాన్ని అన్ని రాష్ట్రాలకు విస్తరింపచేస్తాం. దీని ద్వారా ఏడాదికి 50 వేల శిశుమరణాలు నివారించడం సాధ్యమవుతుంది.

38. కోవిడ్-19 వ్యాక్సిన్ కు 2021-22 బడ్జెట్ అంచనాల్లో నేను రూ.35,000 కోట్లు కేటాయించాను. అవసరమైతే మరిన్ని నిధులు అందిస్తానని కూడా నేను హామీ ఇస్తున్నాను.

39. ఆరోగ్యం, సంరక్షణ బడ్జెట్ పెట్టుబడిని 2021-22 బడ్జెట్ అంచనాల్లో రూ.2,23,486 కోట్లుగా ప్రకటిస్తున్నాను. ఈ ఏడాది బడ్జెట్ అంచనా రూ.94,452 కోట్ల కన్నా ఇది 137 శాతం అధికం. ఇందుకు సంబంధించిన వివరాలు బడ్జెట్ ప్రసంగం అనుబంధం I లో పొందుపచడం జరిగింది.

2. భౌతిక, ఆర్థిక మూలధనం, మౌలిక వసతులు

***ఆత్మ నిర్భర్ భారత్- ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహ పథకం (పిఎల్ఐ)***

40. భారతదేశం 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ కావాలంటే మన తయారీ రంగం స్థిరంగా రెండంకెల వృద్ధిని సాధించాలి. తయారీ రంగంలోని కంపెనీలు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో అంతర్గత భాగం కావడంతో పాటు కీలక పోటీ సామర్థ్యాలు సాధించాలి. ఆధునిక టెక్నాలజీలు సమకూర్చుకోవాలి. ఇవన్నీ సాధించడం కోసం, ఆత్మనిర్భర్ భారత్ లో తయరీ రంగాన్ని అంతర్జాతీయ చాంపియన్ గా నిలబెట్టడం కోసం 13 రంగాలకు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకాలు ప్రకటించడం జరిగింది. ఇందుకోసం 2021-22 ఆర్థిక

సంవత్సరం నుంచి ప్రారంభించి ఐదేళ్ల కాలంలో రూ.1.97 లక్షల కోట్ల ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం కట్టుబాటు ప్రకటించింది. ఈ కార్యక్రమం కీలక రంగాలు పరిధిని, పరిమాణాన్ని పెంచుకునేందుకు, ప్రపంచ చాంపియన్లుగా తీర్చి దిద్దేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహాయకారి అవుతుంది.

***టెక్స్ టైల్స్***

41. టెక్స్ టైల్ పరిశ్రమ అంతర్జాతీయ పోటీ సామర్థ్యం సాధించేందుకు, భారీ పెట్టుబడులు ఆకర్షించేందుకు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న పిఎల్ఐ పథకానికి అదనంగా మెగా పెట్టుబడి టెక్స్ టైల్ పార్కుల (మిత్రా) స్కీమ్ ప్రారంభించబోతున్నాం. ఇది ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన ప్రపంచ శ్రేణి మౌలిక వసతులను సృష్టించి ఎగుమతుల్లో అంతర్జాతీయ చాంపియన్లను సృష్టిస్తుంది. వచ్చే 3 సంవత్సరాల కాలంలో ఇలాంటివి 7 టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం.

***మౌలిక వసతులు***

42. నేను 2019 డిసెంబర్ లో ప్రకటించిన నేషనల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పైప్ లైన్ (ఎన్ఐపి) ఇప్పటివరకు ఏదైనా ప్రభుత్వం ఆ దిశగా  చేపట్టిన తొలి చర్య. 6835 ప్రాజెక్టులతో ఎన్ఐపిను ప్రారంభించాం. ఆ తర్వాత దాన్ని 7,400 ప్రాజెక్టులకు విస్తరించాం. కొన్ని కీలక మౌలిక వసతుల మంత్రిత్వ శాఖల పరిధిలోని రూ.1.10 లక్షల కోట్ల విలువ గల 217 ప్రాజెక్టులు పూర్తయ్యాయి.

43.  రాబోయే సంవత్సరాల్లో తాను సాధించాలనుకుంటున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించిన నిర్దిష్ట లక్ష్యం ఎన్ఐపి. దీనికి ప్రభుత్వం, ఆర్థిక రంగం నుంచి భారీ నిధుల పెంపు అవసరం. దీన్ని మూడు మార్గాల్లో సాధించేందుకు పటిష్ఠమైన చర్యలను నేను ఈ బడ్జెట్ లో ప్రతిపాదిస్తున్నాను.

44. మొదటిది సంస్థాగత నిర్మాణాలు కాగా రెండోది ఆస్తుల నగదీకరణకు ప్రాధాన్యం, మూడోది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లలో పెట్టుబడి వ్యయాల భారీ పెంపు

***మౌలిక వసతులకు నిధుల కల్పన - అభివృద్ధి ఆర్థిక సంస్థలు (డిఎఫ్ఐ)***

45. మౌలిక వసతుల విభాగానికి దీర్ఘకాలిక రుణ సదుపాయం కీలకం. మౌలిక వసతుల ఫైనాన్సింగ్ అందించి, ప్రోత్సహించి, చోదకశక్తిగా నిలిచేందుకు వృత్తిపరంగా నిర్వహించే డెవలప్ మెంట్ ఫైనాన్షియల్ ఇన్ స్టిట్యూషన్ అవసరం. అందుకు అనుగుణంగానే రూ.20,000 కోట్ల మూలధనంతో డిఎఫ్ఐ ఏర్పాటుకు నేను ఒక బిల్లును ప్రతిపాదిస్తున్నాను. వచ్చే మూడేళ్లలో ఈ డిఎఫ్ఐ రుణాల పోర్ట్ ఫోలియో రూ.5 లక్షల కోట్లకు చేర్చాలన్నది లక్ష్యం.

46. చట్టాల్లో తగు సవరణలు చేయడం ద్వారా ఇన్విట్స్, రీట్స్ డెట్ ఫైనాన్సింగ్ లో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాం. ఈ చర్య ఇన్విట్స్, రీట్స్ కు ఆర్థిక వనరుల లభ్యతను మరింత సరళం చేయడంతో పాటు మౌలిక వసతులు, రియల్ ఎస్టేట్ రంగాల అందుబాటులో ఉండే నిధులు పెరుగుతాయి.

**ఆస్తుల నగదీకరణ**

47. కొత్త మౌలిక వసతుల నిర్మాణానికి అవసరం అయిన నిధులు సమీకరించుకోవడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్నర ప్రభుత్వ మౌలికవసతుల ఆస్తుల నగదీకరణ కీలకం. అలాంటి ఆస్తుల కోసం "జాతీయ మానిటైజేషన్ పైప్ లైన్" ఒకటి ఏర్పాటు చేస్తాం. అలాగే ఆ ప్రక్రియలో పురోగతిని ట్రాక్ చేసేందుకు, ఇన్వెస్టర్లకు మరింత సమాచారం అందుకునే వెసులుబాటు కల్పించడానికి అసెట్ మానిటైజేషన్ డాష్ బోర్డ్ కూడా ఏర్పనాటు చేయనున్నాం. ఈ మానిటైజేషన్ ప్రక్రియలో కొన్ని కీలక చర్యలు:

ఎ. భారత జాతీయ రహదారుల సంస్థ, పిజిసిఐఎల్ దేశీయ, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఆకర్షించేందుకు ఒక్కొటి ఒక్కో ఇన్విట్ ను స్పాన్సర్ చేస్తున్నాయి.

రూ.5,000 కోట్ల విలువ గల 5 నిర్వహణలోని రోడ్లను ఎన్ హెచ్ఏఐ ఇన్విట్ కు బదిలీ చేస్తారు. అలాగే రూ.7,000 కోట్ల విలువ గల ట్రాన్స్ మిషన్ ఆస్తులను పిజిసిఐఎల్ ఇన్విట్ కు బదిలీ చేస్తారు.

బి. రైల్వేలు తమ నిర్వహణలోని డెడికేటెడ్ సరకు రవాణా కారిడార్ ఆస్తులను ఆ కారిడార్ల ప్రారంభం అనంతరం మానిటైజ్ చేస్తాయి.

సి. నిర్వహణ, యాజమాన్య రాయితీలతో విమానాశ్రయాలను కూడా మానిటైజ్ చేస్తారు.

డి. ఆస్తుల ద్రవ్యీకరణ పరిధిలోకి తెచ్చే ఇతర కీలక మౌలిక వసతులు...

(i) ఎన్ హెచ్ఏఐ నిర్వహణలోని రోడ్లు

(ii) పిజిసిఐఎల్ కు చెందిన ట్రాన్స్ మిషన్ ఆస్తులు

(iii) గెయిల్, ఐఓసిఎల్, హెచ్ పిసిఎల్ నిర్వహణలోని ఆయిల్, గ్యాస్ పైప్ లైన్లు,

(iv) ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని ఏఏఐ విమానాశ్రయాలు

(v) ఇతర రైల్వే మౌలిక వసతుల ఆస్తులు

(vi) కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్, నాఫెడ్ వంటి సిపిఎస్ఇల నిర్వహణలోని వేర్ హౌసింగ్ ఆస్తులు

(vii) క్రీడా స్టేడియంలు

***పెట్టుబడుల బడ్జెట్ భారీ పెంపు***

48. 2020-21 బడ్జెట్ అంచనాల్లో మేం రూ.4.12 లక్షల కోట్ల పెట్టుబడి వ్యయాలను ప్రకటించాం. వనరుల కొరత ఎంతగా ఉన్నప్పటికీ పెట్టుబడులపై అధికంగా ఖర్చు చేయడం మా ప్రయత్నం. నేను 2020-21 సవరించిన బడ్జెట్ అంచనాల్లో ప్రకటించిన మేరకు రూ.4.39 లక్షల కోట్లతో ఈ ఏడాదిని ముగించే ఆస్కారం ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి నేను ఈ పెట్టుబడి వ్యయాలను భారీ స్థాయిలో పెంచి రూ.5.54 లక్షల కోట్లుగా ప్రతిపాదిస్తున్నాను. 2020-21తో పోల్చితే ఇది 34.5 శాతం ఎక్కువ. ఇందులో రూ.44,000 కోట్లు ఆర్థిక వ్యవహారాల శాఖ బడ్జెట్ శీర్షిక కింద ప్రత్యేకంగా పెడుతున్నాను.

ఈ మొత్తాన్ని మంచి పురోగతి కనబరిచిన ప్రాజెక్టులు/ ప్రోగ్రామ్ లు/ శాఖల పెట్టుబడి వ్యయాలకు, అవసరమైన నిధుల కల్పనకు వినియోగిస్తాం. ఇది కాకుండా రూ.2 లక్షల కోట్లకు పైబడిన మొత్తాన్ని రాష్ట్రాలు, స్వయం ప్రతిపత్తి సంస్థల పెట్టుబడి వ్యయాలకు కేటాయించడం జరిగింది.

49. మౌలిక వసతుల కల్పనపై రాష్ట్రాలు కూడా అధికంగా పెట్టుబడి పెట్టేలా చేయడానికి ఒక ప్రత్యేక యంత్రాంగం కోసం కూడా మేం కృషి చేస్తున్నాం.

***రోడ్లు, ప్రధాన రహదారులు మౌలిక సదుపాయాలు***

50. రూ. 5.35 లక్షల కోట్ల విలువైన భారతమాలా పరియోజన ప్రాజెక్ట్ కింద ఇప్పటికే 13వేల కిలోమీటర్ల పొడవైన రోడ్ల నిర్మాణ పనులను కేటాయించడం జరిగింది. వీటి విలువ రూ. 3.3 లక్షల కోట్లు. ఇందులో ఇప్పటికే 3, 800 కిలోమీటర్ల రోడ్లను నిర్మించడం జరిగింది. వచ్చే ఏడాది మార్చి నాటికి 8,500 కిలోమీటర్ల పొడవైన రోడ్ల పనులను కేటాయించడం జరుగుతుంది. అంతే కాదు ఆ సమయానికి అదనంగా 11 వేల కిలోమీటర్ల జాతీయ రహదారి కారిడార్లను పూర్తి చేయడం జరుగుతుంది.

51. రోడ్లకు సంబంధించిన మౌలిక సదుపాయాలను మరింతగా పెంచడంకోసం మరిన్ని ఆర్థిక కారిడార్ల నిర్మాణంకోసం ప్రణాళికలు తయారు చేయడం జరిగింది.వాటి వివరాలు ఇలా వున్నాయి.

ఎ. రూ. 1.03 లక్షల కోట్ల పెట్టుబడితో తమిళనాడు రాష్ట్రంలో 3, 500 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు. మధురై కొల్లామ్ కారిడార్, చిత్తూరు-థాట్చూర్ కారిడార్. ఇందులోనే వున్నాయి. నిర్మాణ పనులు వచ్చే ఏడాది ప్రారంభం.

బి. కేరళ రాష్ట్రంలో 1, 100 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులకోసం రూ. 65, 000 కోట్ల పెట్టుబడి. 600 కిలోమీటర్ల ముంబాయి- కన్యాకుమారి కారిడార్ సెక్షన్ కూడా ఇందులోనే భాగం.

సి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 675 కిలోమీటర్ల రహదారిపనులకోసం రూ.25 వేల కోట్ల వ్యయం. ప్రస్తుతమున్న కొలకత్తా - సిలిగురి రోడ్డును ఆధునీకరించే పనులుకూడా ఇందులో భాగం.

డి. అస్సాం రాష్ట్రంలో ప్రస్తుతం రూ.19 వేలకోట్ల విలువైన జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో మరిన్ని జాతీయ రహదారుల కోసం 1300 కిలోమీటర్లకు పైగా రోడ్ల నిర్మాణ నిమిత్తం రూ. 34 వేల కోట్ల విలువైన పనులను చేపట్టడం జరుగుతుంది.

52. 2021-22లో చేపట్టబోయే ప్రధానమైన కారిడార్లు, ఇంకా ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అనుబంధం -2 లో చూడవచ్చు.

53. కేంద్ర రోడ్డు రవాణా మరియు ప్రధాన రహదారుల మంత్రిత్వశాఖకోసం కేటాయింపులు పెంచతూ రూ. 1, 18, 101 కోట్ల వ్యయాన్ని కేటాయించడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇందులో రూ. 1, 08, 230 కోట్లు మూలధనంగా వుంటుంది.

***రైల్వే రంగ మౌలిక సదుపాయాల నిర్మాణం***

54. భారతీయ రైల్వే శాఖ... భారతదేశ జాతీయ రైలు ప్రణాళిక-2030ని తయారు చేసింది. 2030 నాటిక సిద్ధంగా వుండేలా ఆధునిక రైల్వే వ్యవస్థను తయారు చేయడమే దీని లక్ష్యం.

55. పరిశ్రమలకు సంబంధించిన నిర్వహణ వ్యయాలను తగ్గించడమనేది భారతదేశంలోనే తయారీ విధాన (మేకిన్ ఇండియా) వ్యూహంలో కీలకమైన అంశం. వచ్చే ఏడాది జూన్ నాటికి సమగ్రమైన పశ్చిమ, తూర్పు వస్తు రవాణా కారిడార్లు అందుబాటులోకి వస్తాయని అంచనా వేయడం జరిగింది. కింద తెలిపిన అదనపు కార్యక్రమాలను ప్రతిపాదించడం జరిగింది.

ఎ. 2021-22లో తూర్పు డిఎఫ్ సికి చెందిన సొన్నాగర్-గొమోహ్ విభాగం ( 263.7 కిలోమీటర్లు)ను పిపిపి పద్ధతిలో చేపట్టడం జరుగుతుంది. అలాగే గొమోహ్-

దంకుని విభాగం ( 274. 3 కిలోమీటర్లు) కూడా ఆ వెంటనే ఆలస్యం లేకుండా చేపట్టడం జరుగుతుంది.

బి. ఖరగ్ పూర్ నుంచి విజయవాడవరకు ఈస్ట్ కోస్ట్ కారిడర్ ను , బుసావల్‌నుంచి ఖరగ్‌పూరువరకూ అక్కడనుంచి దంకునివరకూ ఈస్ట్ వెస్ట్ కారిడార్ ను , ఇటార్సినుంచి విజయవాడవరకు నార్త్ సౌత్ కారిడార్ పనులను చేపట్టడం జరుగుతుంది. మొదటి దశలో వివరాణాత్మకమైన ప్రాజెక్ట్ రిపోర్టులను తయారు చేయడం జరుగుతుంది.

సి. బ్రాడ్ గేజ్ మార్గాలకు సంబంధించిన నూరుశాతం విద్యుదీకరణ అనేది 2023 డిసెంబర్ నాటికి పూర్తి అవుతుంది. 2020 అక్టోబర్ 1నాటికి 41, 548 రూట్‌కిలోమీటర్ల (ఆర్ కెఎం) విద్యుదీకరణ జరిగింది. ఇది 2021 చివరికల్లా 46, 000 కి.మీ.కు చేరుకుంటుంది. అంటే అప్పటికి 72శాతం పూర్తవుతుంది.

56. ప్రయాణికుల భద్రత, సౌకర్యంకోసం ప్రతిపాదించిన చర్యలగురించి వివరిస్తాను.

ఎ. పర్యాటక ప్రాంతాల ప్రయాణం మరింత మెరుగ్గా, కనువిందుగా వుండేలా డిజైన్ చేసిన విస్తా డోమ్ ఎల్ హెచ్ బి కోచును ప్రవేశపెట్టం జరుగుతుంది.

బి. గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టిన భద్రతా చర్యలు ఫలితాలనిస్తున్నాయి. ఈ చర్యలను మరింత బలోపేతం చేయడానికిగాను భారతీయ రైల్వే వ్యవస్థలోకి అత్యధిక సాంద్రత కలిగిన నెట్ వర్కును, అత్యధికంగా వినియోగమయ్యే నెట్ వర్కు రూట్లను తయారు చేసుకోవడం జరుగుతుంది. ఇందుకోసం దేశీయంగానే తయారైన ఆటోమేటిక్ రైలు భద్రతా వ్యవస్థను అందుబాటులోకి తెస్తాం. మానవ తప్పిదం కారణంగా రైలు ప్రమాదాలు సంభవించకుండా ఈ వ్యవస్థరక్షణ కల్పిస్తుంది.

సి. రికార్డు స్థాయిలో రైల్వేరంగంకోసం రూ. 1, 10, 055 కోట్ల మొత్తాన్ని కేటాయించడం జరుగుతోంది. ఇందులో మూలధన వ్యయం 1, 07, 100 కోట్లు.

***పట్టణ, నగర మౌలిక సదుపాయాల కల్పన***

57. మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ ద్వారా, సిటీ బస్సు సేవలను అధికం చేయడం ద్వారా నగర ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుంది. బస్సు రవాణా సేవలను అభివృద్ధి పరచడం కోసం రూ. 18 వేల కోట్ల వ్యయంతో నూతన పథకాన్ని ప్రారంభిస్తాం. ఈ పథకంద్వారా వినూత్నమైన పిపిపి మోడల్స్ ప్రవేశపెట్టడం జరుగుతుంది. తద్వారా ప్రైవేటు రంగానికి చెందిన సంస్థల ఆధ్వర్యంలో 20 వేల బస్సుల నిర్వహణ వుంటుంది. ఈ పథకం కారణంగా ఆటోమొబైల్ రంగం బలోపేతం అవుతుంది. తద్వారా ఆర్థిక వృద్ధి జరుగుతుంది. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. నగర ప్రాంతాల్లో జీవించేవారికి రవాణా సౌకర్యాలు మరింతగా మెరుగవుతాయి.

58. 702 కిలోమీటర్ల సంప్రదాయ మెట్రో అమల్లో వుంది. దీనికితోడు అదనంగా 1,016 కిలోమీటర్ల మెట్రో, ఆర్ ఆర్ టిఎస్ అనేది 27 నగరాల్లో నిర్మాణంలో వుంది. టైర్ - 1 నగరాల్లోని శివార్లలోను, టైర్ 2 నగరాల్లోను సౌకర్యవంతమైన, భద్రతతో కూడిన ప్రయాణ సౌకర్యాలు అందించేలా మెట్రోలైట్, మెట్రో నియో అనే రెండు నూతన సాంకేతికతలను ప్రవేశపెట్టడం జరుగుతుంది.

59. కేంద్రం తరపున నిధులను అందించే ప్రాజెక్టుల వివరాలను చూద్దాం.

ఎ. కొచ్చి మెట్రో రైల్వే రెండో దశ, 11.5 కిలోమీటర్లు, నిర్మాణ వ్యయం రూ. 1957. 05 కోట్లు.

బి. చెన్నై మెట్రో రైల్వే రెండో దశ, 118. 9 కిలోమీర్లు, నిర్మాణ వ్యయం రూ. 63, 246 కోట్లు.

సి. బెంగళూరు మెట్రో రైల్వే ప్రాజెక్టు 2ఏ, 2బి దశలు, 58. 19 కిలోమీటర్లు, నిర్మాణ వ్యయం రూ. 14, 788 కోట్లు.

డి. నాగపూర్ మెట్రో రైలు ప్రాజెక్ట్ రెండోదశ, నాసిక్ మెట్రోలకు సంబంధించి వరుసగా నిర్మాణ వ్యయాలు రూ. 5, 976 కోట్లు, రూ. 2, 092 కోట్లు.

***విద్యుత్ రంగ మౌలిక సదుపాయాల కల్పన***

60. గత ఆరు సంవత్సరాలుగా దేశ విద్యుత్ రంగంలో అనేక సంస్కరణల్ని తేవడం జరిగింది. పలు విజయాలను సాధించడం జరిగింది. 139 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిని అదనంగా చేర్చడం జరిగింది. తద్వారా అదనంగా 2.8 కోట్ల గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది. విద్యుత్ సరఫరా లైన్లకు సంబంధించి 1. 41 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల లైన్లను వేయడం జరిగింది.

61. దేశవ్యాప్తంగా పంపిణీ కంపెనీలు ప్రైవేటురంగంలోకానీ, ప్రభుత్వ రంగంలో కానీ వున్నాయి. పోటీని ప్రోత్సహించడంద్వారా వినియోగదారులకు ఛాయిస్ కల్పించడం జరిగింది. ఒకటికంటే ఎక్కువ పంపిణీ కంపెనీలుంటే వినియోగదారులుక ప్రత్యామ్నాయ మార్గాలు లభిస్తాయి.

62. పంపిణీ కంపెనీల సమర్థత అనేది ఆందోళనకలిగించే అంశంగా మారింది. రాబోయే ఐదు సంవత్సరాల్లో రూ. 3, 05, 984 కోట్ల నిధులను కేటాయించడంద్వారా పునరుద్ధరణ చేసిన, సంస్కరణలతో కూడిన, ఫలితాలను ఇచ్చే విద్యుత్ పంపిణీ రంగ పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఆర్థికపురోగతి సాధించేలా ఆయా పంపిణీ కంపెనీలకోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

63. గత ఏడాది నవంబర్ నెలలో ఏర్పాటు చేసిన మూడవ రీ ఇన్వెస్ట్ సమావేశంలో మాట్లాడిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆ రోజున సమగ్ర జాతీయ హైడ్రోజన్ ఎనర్జీ మిషన్ కు సంబంధించిన ప్రణాళిల గురించి ప్రకటన చేశారు. హరిత విద్యుత్ వనరులద్వారా హైడ్రోజన్ ఉత్పాదనకు సంబంధించిన హైడ్రోజన్ ఎనర్జీ మిషన్ ను 2021-22లో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడం జరిగింది.

***నౌకాశ్రయాలు, నౌకా రవాణా, జలమార్గాలు***

64. దేశంలోని ప్రధాన నౌకాశ్రయాల కార్యకలాపాల నిర్వహణా సేవలను ప్రైవేటు సంస్థల భాగస్వామి నిర్వహించేలా ఒక మోడల్ ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇందుకోసం ప్రధాన నౌకాశ్రయాలు తమకు సంబంధించిన రెండువేలకోట్ల రూపాయల విలువైన 7 ప్రాజెక్టులను

పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య విధానం కింద 2021-22 ఆర్థిక సంవత్సరంలో అందించబోతున్నాయి.

65. దేశంలో వాణిజ్య నౌకలను ప్రోత్సహించడానికిగాను కేంద్రప్రభుత్వం రాయితీల రూపంలో ఆయా భారతీయ షిప్పింగ్ కంపెనీలకు సాయం చేయబోతున్నది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇందుకోసం రూ. 1624 కోట్లను కేటాయించడం జరుగుతుంది. దీనికారణంగా భారతీయ నావికులకు అవసరమయ్యే శిక్షణ ఇవ్వడమేకాకుండా ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. తద్వారా ప్రపంచవ్యాప్తంగా నౌకారంగంలో భారతీయ వాటా పెరుగుతుంది.

66. రీసైక్లింగ్ ఆఫ్ షిప్స్ యాక్ట్, 2019ని ప్రవేశపెట్టడం జరిగింది. అంతే కాదు హాంక్ కాంగ్ అంతర్జాతీయ ఒప్పందానికి అంగీకారం తెలిపాము. గుజరాత్ రాష్ట్రం అలంగ్ లోగల 90 షిప్ రీసైక్లింగ్ యార్డులు హెచ్ కెసి నిబంధనలకు అనుగుణమైన సర్టిఫికెట్లను సాధించాయి. యూరప్, జపాన్లనుంచి మరిన్ని నౌకలను భారతదేశానికి తెప్పించడానికిగాను కృషి చేస్తున్నాం. 2024నాటికి రీసైక్లింగ్ సామర్థ్యాన్ని రెట్టింపు చేయబోతున్నాం. తద్వారా దేశంలోని యువతకోసం అదనంగా 1.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుంది.

***చమురు మరియు సహజ వాయువుల రంగం***

67. కోవిడ్ -19 లాక్ డౌన్ సమయంలో ఎలాంటి ఆటంకం లేకుండా దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా జరిగేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రజల జీవితాల్లో అత్యంత ముఖ్యమైన రంగం ఇంధన రంగం. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

- ఎ. ఉజ్వల పథకంద్వారా దేశవ్యాప్తంగా 8 కోట్ల నివాసగృహాలకు లబ్ధి చేకూరింది. ఈ పథకాన్ని 1 కోటిమంది లబ్ధిదారులకు విస్తరించడం జరుగుతుంది.
- బి. నగర గ్యాస్ పంపిణీ నెట్ వర్క్‌కు మరో వంద జిల్లాలను రానున్న మూడు సంవత్సరాల్లో కలపబోతున్నాం.

సి. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్ లో గ్యాస్ పైపులైను ప్రాజెక్టును చేపట్టబోతున్నాం.

డి. స్వయంప్రతిపత్తి కలిగిన గ్యాస్ రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నాం. అన్ని సహజవాయువు పైపులైన్లకు సంబంధించిన కామన్ క్యారియర్ కెపాసిటీని ఏర్పాటు చేయడానికి, బుకింగ్ సమన్వయం చేయడానికిగాను ఎలాంటి వివక్షకు తావు లేకుండా చర్యలు తీసుకోబోతున్నాం.

***ఫైనాన్సియల్ క్యాపిటల్***

68. సెబి చట్టం, 1992, డిపాజిట్టుదారుల చట్టం 1996, సెక్యూరిటీ కాంట్రాక్టుల (నియంత్రణ) చట్టం, 1956, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం, 2007లను కలిపి ఏకీకృతం చేసి ఒక సహేతుకమైన సెక్యూటిరీ మార్కెట్ల కోడ్ గా చేయాలనే ప్రతిపాదనను చేస్తున్నాను.

69. జిఐఎఫ్ టి - ఐఎఫ్ ఎస్ సి వద్ద ప్రపంచస్థాయి ఫిన్ టెక్ కేంద్రాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది.

70. ఆందోళన కర పరిస్థితులు నెలకొన్నప్పుడు కార్పొరేట్ బాండ్ మార్కెట్ లో పనిచేస్తున్నవారిలో తగిన నమ్మకం నింపడానికిగాను సెకండరీ మార్కెట్ లిక్విడిటీని పెంచడానికిగాను పూర్తిస్థాయి సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన చేయడం జరిగింది. ప్రతిపాదిత సంస్థ ఇన్వెస్ట్ మెంట్ గ్రేడ్ డెట్ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తుంది. ఆందోళనకర పరిస్థితుల్లోను, మామూలు సమయాల్లోను ఈ పని చేస్తుంది. బాండ్ మార్కెట్ అభివృద్ధికి దోహదం చేస్తుంది.

71. నియంత్రణతో కూడిన బంగారు మారకాల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచనను 2018-19లో తెలియజేయడం జరిగింది. ఈ పనికోసం రెగ్యులేటర్‌గా సెబి వుంటుందనే విషయం తెలియజేయడం జరుగుతుంది. ఇక వేర్ హౌసింగ్ డెవలప్ మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీని బలోపేతం చేసి కమోడిటీ మార్కెట్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

72. పెట్టుబడిదారుల భద్రతకోసం ఇన్వెస్టర్ ఛార్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నాను. అన్ని ద్రవ్య సంబంధిత ఉత్పత్తులకు సంబంధించిన ద్రవ్య మదుపరుల హక్కుకింద దీన్ని ఏర్పాటు చేయాలి.

73. సంప్రదాయేతర ఇంధన వనరుల రంగాన్ని బలోపేతం చేయడానికిగాను సోలార్ ఎనర్జీ కార్పొరేషన్‌కు రూ. వేయి కోట్ల అదనపు మూలధనాన్ని, ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీకి రూ. 1, 500 కోట్లు అందించాలనే ప్రతిపాదన చేస్తున్నాను.

***బీమారంగంలో ఎఫ్.డి.ఐ ల పెంపుదల***

74. బీమా కంపెనీల్లో ఇంతవరకూ వున్న ఎఫ్ డిఐ పరిమితిని 49 శాతాన్నించి 74 శాతానికి పెంచడానికి వీలుగా 1938 బీమా చట్టానికి సవరణ చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను. భద్రతతో కూడిన నియంత్రణతో విదేశీ యాజమాన్యానికి అనుమతి లభిస్తుంది. కొత్తగా ఏర్పడబోయే వ్యవస్థలోని డైరెక్టర్లలో, ముఖ్యమైన నిర్వహణా వ్యక్తుల్లో అధికులు భారతీయ పౌరులై వుండాలి. డైరెక్టర్లలో 50శాతం మంది ఇండిపెండెట్‌గా వ్యవహరిస్తారు. లాభాల్లో ప్రత్యేక మొత్తాన్ని జనరల్ రిజర్వ్ గా వుంచడం జరుగుతుంది.

***నూతన వ్యవస్థ ఏర్పాటు ద్వారా స్ట్రెస్డ్ అస్సెట్ రిజల్యూషన్***

75. పబ్లిక్ రంగ బ్యాంకులదగ్గర చేరుతున్న అధికస్థాయి స్ట్రెస్డ్ అస్సెట్స్ (బ్యాంకులకు తిరిగి చెల్లించని రుణాలు) కారణంగా బ్యాంకు బుక్కులను క్రమబద్ధీకరించాల్సి వస్తోంది. ఇందుకోసం అస్సెట్ రీ కన్ స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ , ఆస్తుల నిర్వహణ కంపెనీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా స్ట్రెస్డ్ డెట్ ను ఆ కంపెనీలు తీసుకొని వాటిని నిర్వహించడంగానీ, ఆస్తులను అమ్మడంగానీ చేస్తాయి. వాటిని ప్రత్యామ్నాయ పెట్టుబడి కంపెనీలకుగానీ, ఇతర పెట్టుబడిదారులకు అందించి అంతిమ విలువను నిర్ధారించడం జరుగుతుంది.

***పబ్లిక్ సెక్టర్ బ్యాంకులకు రీ కాపిటలైజేషన్***

76. పి.ఎస్.బిల ద్రవ్య సహాయ సమర్థతను బలోపేతం చేయడానికిగాను 2021-22 సంవత్సరాలకుగాను 20వేల కోట్ల రీ క్యాపిటలైజేషన్ ను ప్రతిపాదించడం జరిగింది.

***డిపాజిట్ బీమా***

77. బ్యాంకు వినియోగదారులకోసం గత ఏడాది డిపాజిట్ బీమా కవర్ ను ఒక లక్ష రూపాయలనుంచి 5 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. దీనికి సంబంధించి డిఐజిసి చట్టం 1961లో సవరణల్ని ప్రతిపాదించడం జరుగుతోంది. ఈ చట్టంలోని ప్రొవిజన్లను ఈ సమావేశాల్లోనే క్రమబద్ధీకరించాలి. ఏదైనా బ్యాంకు తన బాధ్యతలను తాత్కాలికంగా నిర్వర్తించలేకపోతే ఆ బ్యాంకు డిపాజిట్ దార్లు వారి డిపాజిట్లను నిర్ణీత సమయం ప్రకారం, సులభతర పద్ధతిలో తీసుకోవచ్చు..అది కూడా డిపాజిట్ ఇన్సూరెన్స్ కవర్ ఎంత మొత్తంవుందో అంత వరకూ తీసుకోవచ్చు. సంక్షోభంలో పడిన బ్యాంకులకు సంబంధించిన డిపాజిట్ దారులకు ఈ సవరణలు ఉపయోగపడతాయి.

78. రుణ వ్యవహారాల్లో క్రమశిక్షణ తీసుకురావడానికిగాను చిన్నస్థాయి రుణగ్రహీతల ప్రయోజనాలను కాపాడుతూనే మినిమమ్ అస్సెట్ సైజ్ వందకోట్లుగల ఎన్ బిఎఫ్ సిలవిషయంలో అప్పు రికవరీకి సంబంధించి అర్హతగల అత్యల్ప రుణ స్థాయిని ప్రస్తుతమున్న 50లక్షలనుంచి 20లక్షలకు తీసుకురావాలని ప్రతిపాదించడం జరిగింది. ఈ పనిని ఎస్ ఏ ఆర్ ఎఫ్ ఏ ఇ ఎస్ టి చట్టం 2002 ప్రకారం చేయాల్సి వుంటుంది.

***కంపెనీ వ్యవహారాలు***

79. కంపెనీల చట్టం 2013 కిందగల ప్రొసీజరల్ అండ్ టెక్నికల్ కాంపౌండబుల్ నేరాలను ఆ చట్టం కిందనుంచి మినహాయించే పని పూర్తయింది. ఇప్పుడు లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్ షిప్ ( ఎల్ ఎల్ పి) చట్టం 2008ని నేరాల పరిధినుంచి తప్పించే పనిని ప్రతిపాదిస్తున్నాను.

80. కంపెనీల చట్టం 2013 ప్రకారం చిన్న కంపెనీలకు ఇచ్చే నిర్వచనాన్ని పునర్ నిర్వచించాలనే ప్రతిపాదన చేస్తున్నాను. వారి పెయిడప్ క్యాపిటల్ పరిధిని 50లక్షలకు

మించకుండా వుండాలనే పరిధినుంచి 2 కోట్ల రూపాయలకంటే మించకుండా వుండాలనే పరిధిదాకా పెంచాలనేది నా ప్రతిపాదాన. టర్నోవర్ ను రూ.2 కోట్లనుంచి రూ. 20 కోట్లవరకు పెంచాలని ప్రతిపాదిస్తున్నాను. దీని కారణంగా 2 లక్షల కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది.

81. ఏకవ్యక్తి నిర్వహణలోని కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాను.దీని కారణంగా స్టార్టప్ కంపెనీలకు, నూతన ఆవిష్కరణలు చేసేవారికి నేరుగా లబ్ధి చేకూరుతుంది. అంతే కాదు ఈకంపెనీలు పెయిడప్ క్యాపిటల్ విషయంలోను, టర్నోవర్ విషయంలోను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనసాగుతాయి. అవి ఏ సమయంలోనైనా సరే ఎలాంటి కంపెనీగానైనా సరే రూపాంతరం చెందవచ్చు. ఇక ఈ వ్యక్తుల నివాస పరిమితిని 182 రోజుల నుంచి 120 రోజులకు కుదించడం జరుగుతుంది. అంతే కాదు ప్రవాస భారతీయులు భారతదేశంలో ఏక వ్యక్తి నిర్వహణ కంపెనీలను నిర్వహించుకోవడం జరుగుతుంది.

82. కేసులను వేగంగాపరిష్కరించడానికిగాను ఎన్ సి ఎల్ టి వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుంది. ఎలక్ట్రానిక్ కోర్టుల వ్యవస్థను అమలుచేయడం జరుగుతుంది. ఎంఎస్ ఎంఇలకు సంబంధించి ప్రత్యేక వ్యవస్థను, అప్పుల కేసుల పరిష్కారానికిగాను ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయడం జరుగుతుంది.

83. రాబోయే ఆర్థిక సంవత్సరంలో అంటే 2021-22లో డాటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు, యంత్ర బోధనతో కూడిన ఎంసిఏ 21 కు సంబంధించిన 3.0 వర్షన్ ను ప్రారంభించబోతున్నాం. ఈ 3.0 వర్షన్‌లో ఇ- సెక్యూరిటీ, ఇ- అడ్జుడికేషన్, ఇ- కన్సల్టేషన్, కంప్లియాన్స్ మేనేజ్ మెంట్ కోసం అదనంగా మాడ్యూల్స్ వుంటాయి.

***పెట్టుబడుల ఉపసంహరణ, వ్యూహాత్మక అమ్మకాలు***

84. కోవిడ్ -19 మహమ్మారి సంక్షోభం వున్నప్పటికీ వ్యూహాత్మకంగా పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని నిర్వహించాం. బిపిసిఎల్, ఎయిర్ ఇండియా, షిప్పింగ్ కార్పొరేషన్, కంటెయినర్ కార్పొరేషన్, ఐడిబిఐ బ్యాంకు, బిఇఎంల్, పవన్ హాన్స్, నీలాచల్

ఇస్పాట్ నిగం లిమిటెడ్ మొదలైన వాటికి సంబంధించిన లావాదేవీలు 2021-22లో పూర్తవుతాయి. ఐడిబిఐ బ్యాంకే కాకుండా మరో రెండు పబ్లిక్ రంగ బ్యాంకులను, ఒక జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని 2021-22లో ప్రైవేటీకరణ చేయాలని మేం ప్రతిపాదించడం జరిగింది. ఇందుకోసం శాసనపరమైన సవరణలు అవసరం. ఈ సమావేశాల్లోనే సవరణలను ప్రవేశపెట్టాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

85. 2021 -22లో ఎల్ ఐసి ఐపివోను తీసుకువస్తాము. ఇందుకోసం ఈ సమావేశాల్లోనే అవసరమైన సవరణలు తేవాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

86. పబ్లిక్ రంగ సంస్థల పెట్టుబడులకు సంబంధించి వ్యూహాత్మక ఉపసంహరణ విధానాన్ని తెస్తామని ఆత్మనిర్భర్ ప్యాకేజీ ప్రకటన సమయంలో చెప్పడం జరిగింది. ఈ విధానానికి ప్రభుత్వం తన ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని సభలో తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఈ విధానం కారణంగా వ్యూహాత్మక, మరియు వ్యూహాత్మేతర రంగాల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన రోడ్డు మ్యాపు ఏర్పడుతుంది. నాలుగు రంగాల్లోని వ్యూహాత్మక కేంద్రప్రభుత్వరంగ సంస్థలను మినహాయించి ఇతర సంస్థలను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుంది. మిగతా రంగాల్లోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తాం. ఈ విధానంకు సంబంధించి ముఖ్యాంశాలను అనుబంధం -3 లో చూడగలరు.

87. పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని వేగవంతం చేయడానికిగాను తర్వాతి జాబితాను తయారు చేయాలని నీతి ఆయోగ్ కు ఆదేశాలిస్తున్నాను. ఆ జాబితా ప్రకారం వ్యూహాత్మకంగా పెట్టుబడుల ఉపసంహరణ వుంటుంది.

88. రాష్ట్రాలు తమపరిధిలోని కంపెనీల్లో పెట్టుబడుల ఉపసంహరణ చేయడానికిగాను వాటికి ప్రోత్సాహకాలు ఇస్తాం. వాటికి సంబంధించిన ప్యాకేజిని త్వరలో తయారు చేయడం జరుగుతుంది.

89. నిరుపయోగ ఆస్తుల వల్ల ఆత్మనిర్భర్ భారత్ సాధన సాధ్యం కాదు. మంత్రిత్వశాఖలు, విభాగాలు, పబ్లిక్ రంగ సంస్థలవద్ద అధికభాగం మిగులు స్థలాలున్నాయి. వాటిద్వారా ఆర్థిక లబ్ధి పొందడానికిగాను వాటిని నేరుగా అమ్మడంగానీ, రాయితీలనివ్వడంగానీ లేదా అలాంటి ఇతర విధానాలుగానీ అమలు చేయాలి. ఇందుకోసం

ప్రత్యేకమైన సామర్థ్యాలు కావాలి. ఒక కంపెనీ రూపంలో స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని...ఆ కంపెనీ ద్వారా ఈ పని చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

90. నష్టాల్లోవున్న, ఖాయిలా పడిన కేంద్ర ప్రభుత్వ కంపెనీలను సమయానికి మూసేయడానికిగాను ఒక పునరుద్ధరించిన విధానాన్ని ప్రవేశపెడుతాం. దాని ద్వారా అలాంటి యూనిట్లను సమయానికి మూసేయడం జరుగుతుంది.

91. పెట్టుబడుల ఉపసంహారణ ద్వారా బడ్జెట్ 2021-22లో 1,75,000 కోట్ల ఆదాయం వస్తుందని నేను అంచనా వేస్తున్నాను.

### *ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలు*

92. ట్రెజరీ సింగిల్ అకౌంట్ వ్యవస్థ కింద ప్రభుత్వ అకౌంట్ నుంచి స్వయం ప్రతిపత్తిగల సంస్థలు నేరుగా నిధులను డ్రా చేస్తున్నాయి. ఈ పనిని వాస్తవ వ్యయ సమయంలో చేస్తున్నాయి. తద్వారా వడ్డీ వ్యయాలను ఆదా చేయడం జరుగుతోంది. 2021 -22 నుంచి ఈ టిఎస్ ఏ వ్యవస్థను సార్వత్రిక వినియోగానికిగాను విస్తరించడం జరుగుతుంది.

93. 15వ ఫైనాన్స్ కమషన్ సిఫార్సుల ప్రకారం వివరణాత్మక కసరత్తు చేపట్టడం జరిగింది. దానిద్వారా కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పథకాల సంఖ్యను తగ్గించి ఈ విషయంలో సహేతుకతను సాధించడం జరుగుతుంది. తద్వారా మిగిలే ఖర్చులను మెరుగైన ఫలితాలకోసం వినియోగించడం జరుగుతుంది.

94. బహుళ రాష్ట్రాల్లో పని చేసే సహకార సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుంది. వాటికి అన్ని విధాలా సహకారం అందించడం జరుగుతుంది. సహకార రంగ సంస్థలు సులభతర వ్యాపారం చేయడానికిగాను ప్రత్యేకమైన నిర్వహణా వ్యవస్థ ఏర్పాటుకుగాను నేను ప్రతిపాదన చేస్తున్నాను.

### *3. సమగ్ర అభివృద్ధితో భారతదేశ అభివృద్ధి*

95. గౌరవీనయులైన స్పీకర్ సార్ ...ఈ విభాగం కింద వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల గురించి వివరిస్తాను. అన్నదాతల సంక్షేమం, గ్రామీణ భారతదేశం, వలస

కార్మికుల పరిస్థితి, కార్మికులకు ఆర్థికంగా అందించిన సహాయం మొదలైన విషయాలను వివరిస్తాను.

*వ్యవసాయరంగం*

96. రైతుల సంక్షేమంకోసం మా ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోంది. కనీస మద్దతు ధరల విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. అన్ని పంటలకు సంబంధించి వాటి ఉత్పత్తి వ్యయానికంటే ఒకటిన్నర రెట్లు ఆదాయం తప్పకుండా లభించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. పంటల సేకరణ అనేది స్థిరమైన రీతిలో పెరుగుతోంది. దీని కారణంగా రైతులకు చేసే చెల్లింపులు గణనీయమైన స్థాయిలో పెరిగాయి.

97. గోధుమ పంటను తీసుకుంటే 2013-14లో రైతులకు చెల్లించిన మొత్తం రూ. 33, 874 కోట్లు. 2019-2020లో ఈ మొత్తం రూ. 62, 802 కోట్లు. ఇక 2020-21ని తీసుకుంటే ఈ మొత్తం మరింత పెరిగి రూ. 75, 060 కోట్లకు చేరుకుంది. 2019-20లో లబ్ధి పొందిన రైతుల సంఖ్య 35. 57 లక్షలైతే 2020-21లో ఈ సంఖ్య 43. 36 లక్షలకు చేరుకుంది.

98. ఇక వరిధాన్యం విషయానికి వస్తే 2013-14లో రైతులకు చెల్లించిన మొత్తం రూ. 63, 928 కోట్లు. 2019-20లో ఈ మొత్తం రూ. 1, 41, 930 కోట్లకు చేరుకుంది. ఈ మొత్తం 2020-21నాటికి మరింత పెరిగి రూ. 1, 72, 752 కోట్లకు చేరుకుంది. లబ్ధి పొందిన రైతుల సంఖ్య 2019-20లో 1.24 కోట్లు వుంటే తర్వాతి సంవత్సరానికి ఈ సంఖ్య 1.54 కోట్లకు చేరుకుంది.

99. ఇదే వరవడిని పప్పుధాన్యాల విషయంలో కొనసాగించడం జరిగింది. 2013-14లో రైతులకు చెల్లించిన మొత్తం రూ. 236 కోట్లు. 2019-20 సంవత్సరంలో రూ. 8, 285 కోట్లను చెల్లించడం జరిగింది. తర్వాత సంవత్సరంలో ఈ మొత్తం రూ. 10, 530 కోట్లు. 2013-14తో పోల్చితే 40 రెట్లు పెరిగింది.

100. ఇక పత్తి రైతులకు చెల్లించిన మొత్తం అసాధారణ రీతిలో పెరిగింది. ఈ మొత్తం 2013-14లో రూ. 90 కోట్లు వుంటే ఇది 2021 జనవరి 27 నాటికి రూ. 25, 974 కోట్లకు చేరుకుంది. దీనికి సంబంధించిన వివరాలను అనుబంధం -4లో ఇవ్వడం జరిగింది.

101. ఈ ఏడాది ప్రారంభంలో గౌరవనీయులైన ప్రధాన మంత్రి స్వమిత్వ పథకాన్ని ప్రారంభించారు. దీనికింద గ్రామాల్లో ఆస్తుల యజమానులకు హక్కులకు సంబంధించిన రికార్డులను ఇవ్వడం జరుగుతోంది. ఇంతవరకూ 1, 241 గ్రామాల్లో 1.84 లక్షల మంది ఆస్తుల యజమానులకు కార్డులను అందించడం జరిగింది.రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కవరేజీని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

102. రైతులకు తగిన రుణ సహాయం అందించడానికిగాను 2022 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణ లక్ష్యాన్ని రూ. 16.5 లక్షల కోట్లుగా పెంచడం జరిగింది. పశుసంవర్ధకవాఖ, పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖలకు రుణాలను పెంచడం జరుగుతుంది.

103. గ్రామీణ మౌలికసదుపాయాల అభివృద్ధి నిధిని రూ. 30 వేల కోట్ల నుంచి రూ. 40 వేలకోట్లకు పెంచడం జరుగుతోంది.

104. నాబార్డు కింద ఏర్పాటు చేసిన సూక్ష్మ నీటిపారుదల నిధికోసం రూ. 5 వేల కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీన్ని రెట్టింపు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను. అంటే మరో రూ. 5 వేలకోట్లతో అది బలోపేతమవుతుంది.

105. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను , వాటి ఎగుమతులను ప్రోత్సహించడానికిగాను ఆపరేషన్ గ్రీన్ స్కీమ్ పరిధిని పెంచడం జరిగింది. ప్రస్తుతం టమోటాలు, ఉల్లి, బంగాళాదుంపలకు వర్తిస్తున్న ఈ పథకాన్ని మరో 22 ఉత్పత్తులకు విస్తరించడం జరుగుతుంది.

106. 1.68 కోట్లకు పైగా అన్నదాతల పేర్లు నమోదయ్యాయి. ఇ - నామ్స్ ద్వారా 1.14 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగాయి. ఇ- నామ్ ద్వారా వ్యవసాయ మార్కెట్లలో వచ్చిన పారదర్శకత, పోటీ తత్వం కారణంగా వేయికి పైగా మండీలను ఇ- నామ్ పరిధిలోకి తేవడం జరుగుతుంది.

107. ఏపి ఎంసీలలోని మౌలిక సదుపాయాలను పెంచడం కోసం వాటికోసం వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని అందుబాటులోకి తేవడం జరుగుతుంది.

***మత్స్య శాఖ***

108. ఆధునిక మత్స్యవేట ఓడరేవులను, మత్స్య సంపద కేద్రాలను అభివృద్ధిచేయడానికిగాను గణనీయమైన స్థాయిలో పెట్టుబడులను ప్రతిపాదిస్తున్నాను. దీనికి సంబంధించి ఆర్థిక కార్యకలాపాల కేంద్రాలుగా వుండేలా కొచ్చి, చెన్నై, విశాఖపట్నం, పారదీప్, పెతువాఘట్ అనే ఐదు ప్రధాన మత్స్య వేట నౌకాశ్రయాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. నదీతీరాల్లోను, జలమార్గాల సమీపంలోను ఇన్ లాండ్ ఫిషింగ్ హార్బర్లను, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

109. సముద్ర నాచు పెంపకమనేది తీరప్రాంతాల్లో నివసించే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలిగే శక్తి కలిగిన వ్యాపకం. దీని కారణంగా గణనీయస్థాయిలో ఉపాధి లభిస్తుంది. అదనపు ఆదాయాలు వస్తాయి. సముద్ర నాచు పెంపకాన్ని ప్రోత్సహించడానికిగాను బహుళార్థ సాధక సముద్ర నాచు పార్కును తమిళనాడులో ఏర్పాటు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

**వలస కూలీలు మరియు శ్రామికులు**

110. లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా రేషన్ పొందడానికి వీలుగా మేము ఒక జాతి ఒక రేషన్ కార్డు పథకాన్ని ప్రవేశపెట్టాము. దీని ద్వారా లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా రేషన్ పొందవచ్చు. దీనివల్ల తమ కుటుంబానికి దూరంగా ఉంటున్న వలస కూలీలకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. స్వస్థలానికి దూరంగా ఉంటున్న వలస కూలీలు తాము పనిచేసే చోట సగం రేషన్, అదే విధంగా కూలీలా కుటుంబ సభ్యులు మిగిలిన సగం రేషన్ పొందవచ్చు. ప్రస్తుతం ఒక జాతి ఒక రేషన్ కార్డు పథకం దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో అమలులో ఉంది. దీని ద్వారా దాదాపు 69 కోట్ల మంది లబ్ధిదారులు రేషన్ పొందుతున్నారు. దేశంలో మొత్తం రేషన్ పొందుతున్న వారిలో ఒక జాతి ఒక రేషన్ పథకం ద్వారా రేషన్ పొందుతున్న వారు 86% లబ్ధిదారులు. మిగిలిన 4 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను వచ్చే కొద్దీ నెలల్లో చేర్చడం జరుగుతుంది.

111. వ్యవస్థీకృతం కాని కార్మిక శక్తి ప్రత్యేకంగా వలస కూలీల స్థితిగతులను మెరుగుపర్చాలన్న మా ప్రయత్నాలలో భాగంగా గుర్రపు బళ్ళు, చిన్న పడవలు నడిపేవారు, భవన నిర్మాణ కూలీలు మొదలైన వారికి సంబంధించిన సమాచారం సేకరించడానికి ఒక పోర్టల్ ప్రారంభించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. దీని ద్వారా వలస కార్మికుల ఆరోగ్య, గృహ, నైపుణ్య, బీమా, రుణ మరియు ఆహార పథకాలను సూత్రీకరించడానికి వీలవుతుంది.

112. 4 కార్మిక నియమాలను అమలుచేయడం ద్వారా 20 సవంత్సరాల కిందట మొదలు పెట్టిన ప్రక్రియను మేము ముగిస్తాము. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా గుర్రపు బళ్ళు, చిన్న పడవలు నడిపేవారు, ప్లాట్ ఫారం కూలీలకు కూడా సామాజిక భద్రతా ప్రయోజనాలు పొడిగించడం జరుగుతోంది. అన్ని శ్రేణులకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను వర్తింపజేయడంతో పాటు ఉద్యోగుల రాజ్య బీమా సంస్థ (ఈ ఎస్ ఐ సి) సేవలను అందజేయడం జరుగుతోంది. మహిళా కార్మికులను అన్ని రకాల పనులు చేయడానికి అనుమతించడంతో పాటు తగిన రక్షణ కల్పించి నైట్ షిఫ్ట్ లలో కూడా పని చేయడానికి అనుమతిస్తారు. అదే సమయంలో సంస్థ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు అమలు చేయడంలో యజమానులు ఇబ్బంది పడకుండా సంస్థ రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సు ఒకే చోట తీసుకోవడం; ఆన్ లైన్ లో రిటర్నులు దాఖలుకు వీలు కల్పించడం ద్వారా ప్రక్రియను సులభతరం చేయడం జరుగుతుంది.

***ఆర్థిక చేర్పు***

113. స్టాండ్ అప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీలు, ఎస్టీలు మరియు మహిళలకు రుణ వెసులుబాటును మరింత పెంచడానికి మార్జిన్ మనీని 25% నుంచి 15% శాతానికి తగ్గించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. అంతేకాక వ్యవసాయ అనుబంధ పనులకు ఇచ్చే రుణాలను కూడా ఈ పథకంలో చేరుస్తారు.

114. ఎంఎస్ఎంఈ రంగానికి ఊతం ఇవ్వడానికి మేము అనేక చర్యలు చేపట్టాం. ఈ బడ్జెట్లో నేను ఈ రంగానికి □15,700 కోట్లు కేటాయించాను. ఇది ఈ ఏడాది బడ్జెట్ అంచనాలతో పోల్చినప్పుడు రెట్టింపుకన్నా ఎక్కువ.

***4. జనశక్తి వనరులను పరిపుష్టం చేయడం***

115. ఇటీవల ప్రకటించిన జాతీయ విద్యా విధానాన్ని స్వాగతించడం జరిగింది.

***పాఠశాల విద్య***

116. జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) లోని అన్ని అంశాలను చేర్చేవిధంగా 15,000కు పైగా స్కూళ్ల నాణ్యతను పెంచి దృఢపరచడం జరుగుతుంది. ఆ పాఠశాలలు తమ తమ ప్రాంతాలలో నమూనాగా నిలుస్తాయి. విద్యా విధానంలో పొందుపరచిన ఆదర్శాలను సాధించడంలో ఇతర స్కూళ్లను ముందుకు తీసుకెళ్తూ మార్గదర్శకంగా నిలుస్తాయి.

117. స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు)/ప్రైవేటు స్కూళ్ళు/ రాష్ట్రాల భాగస్వామ్యంలో కొత్తగా 100 సైనిక్ స్కూళ్లను ఏర్పాటుచేయడం జరుగుతుంది.

***ఉన్నత విద్య***

118. 2019-20 వార్షిక బడ్జెట్ లో నేను భారత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు గురించి ప్రస్తావించాను. దానిని అమలు చేయడం కోసం ఈ ఏడాది దానికి సంబంధించిన శాసనాన్ని ప్రవేశపెడతాము. అది 4 వేర్వేరు వాహకాలు -- ప్రమాణాల నిర్దేశన, గుర్తింపు జారీ, నియంత్రణ మరియు మూల ధనం ఏర్పాటు -- ఉండే ఛత్ర సంస్థగా ఉంటుంది.

119.  మన దేశంలోని పలు  నగరాలలో భారత ప్రభుత్వ సహాయంతో నడిచే ఎన్నో పరిశోధనా సంస్థలు, యూనివర్సిటీలు మరియు కాలేజీలు ఉన్నాయి.  ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో అటువంటి సంస్థలు దాదాపు 40 దాకా ఉన్నాయి.  అటువంటి 9 నగరాలలో మేము ఏర్పాటు చేసే క్రమబద్ధమైన ఛత్ర  సంస్థలు తమ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకుంటూనే ఇతర సంస్థలతో కలసి సమష్టిగా కార్యకలాపాలు  నిర్వహిస్తాయి.  ఇందుకోసం ఒక 'గ్లూ గ్రాంటు' ప్రత్యేకించడం జరుగుతుంది.

120.  లద్ధాక్ లో ఉన్నత విద్యను అందుబాటులోకి తేవడానికి లేహ్ లో ఒక సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనీ నా ప్రతిపాదన.

121.  జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) కింద చేపట్టబోయే ఇతర ముఖ్యమైన ప్రాజెక్టుల జాబితాను అనుబంధం Vలో  ఇచ్చాము.

***షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు జాతుల సంక్షేమం***

122.  మన గిరిజన ప్రాంతాలలో 750 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలనీ మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.  ఒక్కొక్క పాఠశాల ఏర్పాటుకు □ 20 కోట్లు అని అనుకున్నాము. ఇప్పుడు దానిని □ 38 కోట్లకు పెంచాలని ప్రతిపాదన మరియు కొండప్రాంతాలు, దుర్లభమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసే పాఠశాలలకు □ 48 కోట్లు వ్యయం చేయాలని ప్రతిపాదన.  దీనివల్ల మన గిరిజన విద్యార్థులకు శక్తివంతమైన మౌలిక సదుపాయాల ఏర్పాటునకు సహాయకారి అవుతుంది.

123.  షెడ్యూలు కులాల సంక్షేమానికి ఉద్దేశించిన  మెట్రిక్ అనంతర స్కాలర్ షిప్ పథకాన్ని మేము పునరుద్ధరించాము.  కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కూడా నేను పెంచాను. ఆరేళ్ళ పాటు 2025-2026 సంవత్సరం వరకు □ 35,219

కేటాయిస్తున్నాము. తద్వారా 4 కోట్ల మంది షెడ్యూలు కులాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది.

***నిపుణీకరణ***

124. మేము 2016లో నేషనల్ అప్రెంటీస్ షిప్ ప్రమోషన్ స్కీమ్ ప్రవేశపెట్టాము. మన యువతకు అప్రెంటీస్ షిప్ అవకాశాలను మరింత పెంచడానికి అప్రెంటీస్ షిప్ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ అప్రెంటీస్ షిప్ శిక్షణ స్కీమును (ఎన్ ఏ టి ఎస్) విద్య అనంతర అప్రెంటీస్ షిప్ కల్పించడం కోసం వివిధ రకాల శిక్షణాలన్నింటిని ఒకే కూటమిలో చేర్చడానికి మార్పులు చేసి ఇంజనీరింగ్ పట్టభద్రులకు, డిప్లొమా హోల్డర్లకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం  3,000 కోట్లు కేటాయించడం జరుగుతుంది.

125. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భాగస్వామ్యంలో నైపుణ్య అర్హతల ప్రామాణీకరణ, అంచనా మరియు ధ్రువీకరణతో పాటు ఎరుకగల శ్రామికులను నియమించడం జరుగుతుంది. సమన్వయంతో శిక్షణ అందించడానికి జపాన్ కు చెందిన పారిశ్రామిక, వృత్తి నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞానం కోసం జపాన్ , ఇండియా మధ్య ఒక సహభాగిత శిక్షణా కార్యక్రమం అమలులో ఉంది. ఇదే విధమైన శిక్షణా కార్యక్రమాలను మరెన్నో దేశాలతో ప్రారంభించే ఉద్దేశం ఉంది.

***5. వినూత్న కల్పన మరియు పరిశోధనాభివృద్ధి***

126. నేను 2019 జూలైలో చేసిన బడ్జెట్ ప్రసంగంలో జాతీయ పరిశోధనా సంస్థ (ఎన్ఆర్ఎఫ్) ఏర్పాటు గురించి ప్రకటన చేశాను. ఇప్పుడు ఆ సంస్థ రూపురేఖలను, విధివిధానాలను తయారుచేశాము. వచ్చే ఐదేళ్లలో ఎన్ఆర్ఎఫ్ కోసం  50,000 కేటాయిస్తాము. తద్వారా గుర్తింపు పొందిన జాతీయ ప్రాధాన్యతా క్షేత్రాలపై దృష్టిని

కేంద్రీకరించడం ద్వారా దేశ పరిశోధనా వ్యవస్థ మరింత పటిష్టం అయ్యేలా నిశ్చయపరుస్తుంది.

127. ఇటీవల కాలంలో దేశంలో డిజిటల్ చెల్లింపులు ఎన్నో రెట్లు పెరిగాయి. డిజిటల్ లావాదేవీలను మరింత ప్రోత్సహించడానికి ఉద్దేశించిన స్కీముకు 1500 కోట్లు కేటాయిస్తున్నాను. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ఆర్థిక ప్రేరకాలకు ఈ సొమ్ము కేటాయించడం జరుగుతుంది.

128. అనువాదాలకు సంబంధించి మేము ఒక కొత్త పనికి -- జాతీయ భాషా అనువాద కార్యక్రమం (ఎన్ టి ఎల్ ఎం) -- ఉపక్రమిస్తాము. దీనివల్ల పాలనా సమృద్ధి పెరుగుతుంది. అంతేకాక విధాన సంబంధ పరిజ్ఞానం ఇంటర్నెట్ ద్వారా అన్ని ప్రధాన భారతీయ భాషల్లో లభ్యమయ్యేందుకు దోహదం చేస్తుంది.

129. కేంద్ర ప్రభుత్వ రోదసీ శాఖ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ ఎస్ ఐ ఎల్) త్వరలో పి ఎస్ ఎల్ వి - సి ఎస్51ను ప్రయోగిస్తుంది. పి ఎస్ ఎల్ వి - సి ఎస్51 ఉపగ్రహ వాహక నౌక బ్రెజిల్ నుంచి ఆమెజోనియా ఉపగ్రహాన్ని, దానితో పాటు కొన్ని ఇండియాకు చెందిన చిన్న ఉపగ్రహాలను కూడా తీసుకువెళ్తుంది.

130. గగన్ యాన్ మిషన్ పనుల్లో భాగంగా నలుగురు భారతీయ వ్యోమగాములను అంతరిక్ష నౌకాయానానికి సంబంధించిన అంశాలపై రష్యాలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. మనుష్యులెవ్వరూ లేని తొలి వ్యోమనౌకను 2021 డిసెంబర్ నెలలో ప్రయోగించాలని సంకల్పించాము.

131. మన సముద్రాలు జీవ, నిర్జీవ వనరులకు కోశాగారాలు ఈ రంగాన్ని బాగా అర్థం చేసుకోవడానికి సముద్ర లోతులను గురించి అధ్యయనానికి డీప్ సి మిషన్ ప్రారంభిస్తాము. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో 4000 కోట్లు కేటాయించడం జరుగుతుంది.

ఈ మిషన్ లో భాగంగా అగాధమైన జలనిధి అన్వేషణ మరియు లోతైన సముద్రంలోని జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతుంది.

*6. కనిష్ట ప్రభుత్వం, గరిష్ఠ పాలన*

132. అధ్యక్షా !, బడ్జెట్ తయారీకి మూలమైన ఆరు స్తంభాలలో చివరి దానికి నేను ఇప్పుడు వచ్చాను. కనిష్ట ప్రభుత్వం, గరిష్ఠ పాలనకు సంబంధించిన మౌలిక సూత్రాలలో మేము చేపట్టదలచిన సంస్కరణలను గురించి అది విశదపరుస్తుంది.

133. సత్వర న్యాయం కోసం గడచిన కొద్దీ సంవత్సరాలలో ట్రిబ్యునళ్లలో సంస్కరణల కొరకు మేము అనేక చర్యలు తీసుకున్నాం. సంస్కరణల ప్రక్రియ కొనసాగింపులో భాగంగా ట్రిబ్యునళ్ల పనితీరును హేతుబద్ధం చేయడానికి నేను ఇప్పుడు మరిన్ని చర్యలు ప్రతిపాదిస్తున్నాను.

134. 56 అనుబంధ ఆరోగ్య సేవల వృత్తుల పని పారదర్శకంగా మరియు సమర్థవంతమైన నియంత్రణ కోసం పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టాము. ఈ బిల్లు ద్వారా అనుబంధ ఆరోగ్య సేవల వృత్తినిపుణుల కోసం జాతీయ కమిషన్ ఏర్పాటవుతుంది. దీనికి తోడుగా నర్సింగ్ వృత్తిలో పారదర్శకత, సమర్థత మరియు పాలనాపరమైన సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ కమిషన్ బిల్లును ప్రవేశపెట్టనుంది.

135. ప్రభుత్వం లేక కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలతో వ్యాపారం చేస్తూ కాంట్రాక్టులు కుదుర్చుకునే వారి వ్యాపార సౌలభ్యం కోసం నేను రాజీ సంప్రదింపుల యంత్రాంగం ప్రతిపాదిస్తున్నాను. అంతేకాక కాంట్రాక్టు వివాదాల సత్వర పరిష్కారానికి దాని వినియోగాన్ని తప్పనిసరి చేస్తున్నాను. దీనివల్ల ప్రైవేటు మదుపరులు మరియు కాంట్రాక్టర్లలో విశ్వాసం పాదుకొంటుంది.

136. మన దేశంలో తదుపరి జరిగే జనాభా లెక్కల సేకరణ భారత దేశ చరిత్రలో

తొలి డిజిటల్ జనాభా లెక్కల సేకరణ కావచ్చు. చారిత్రాత్మకంగా, దేశ కీర్తి కిరీటంలో చిరస్థాయిగా నిలిచే ఈ మహత్తర కార్యక్రమానికి నేను 2021-2022 బడ్జెట్ లో  3,768కేటాయించాను.

137. పోర్చుగీస్ పాలన నుంచి విముక్తి పొంది స్వేచ్ఛావాయువులు పీల్చి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోవా రాష్ట్రం వజ్రోత్సవాలు జరుపుకుంటోంది. భారత ప్రభుత్వం తరపున గోవా ఉత్సవాల కోసం  300 కోట్లు మంజూరు చేయాలని నా ప్రతిపాదన.

138. అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో తేయాకు తోటల్లో పనిచేసే కూలీలు ప్రధానంగా మహిళలు మరియు వారి పిల్లల సంక్షేమానికి  1000 కోట్లు కేటాయించాలని నా ప్రతిపాదన. ఇందుకోసం ఒక ప్రత్యేక స్కీము రూపొందించడం జరుగుతుంది.

***ఆర్థిక స్థితి***

139. నా ప్రసంగం పార్ట్ - ఏ లో మిగిలిఉన్న చివరి పేరాలలో నేను గౌరవ సభ దృష్టికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదట్లో జరిగిన పరిణామాలను తేదలిచాను. ఆర్థిక సంవత్సరం మొదట్లో విశ్వ మహమ్మారి కారణంగా రెవెన్యూ రాబడి తగ్గడం ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీనికి తోడు సమాజంలోని దుర్బల వర్గాలు ప్రత్యేకంగా పేదలు, మహిళలు, షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు జాతుల వారికి అత్యవసర సహాయం అందించడానికి ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేయవలసి వచ్చింది.

140. ఎన్నో ఇతర దేశాల వలె కాకుండా మహమ్మారి సమయంలో మేము పరిస్థితిని క్రమాంకన చేసి తదనుగుణంగా ప్రతిస్పందించడానికి వీలుగా మధ్య తరహా ప్యాకేజీల శ్రేణిని ఎంపిక చేసుకున్నాము. ఆరోగ్య పరిస్థితి స్థిరపడిన తరువాత మరియు నెమ్మదిగా లాక్ డౌన్ ఎత్తివేసే క్రమంలో మేము దేశీయ డిమాండు పునరుద్ధరణ లక్ష్యంతో

ప్రభుత్వ ఖర్చును పెంచాము. దాని ఫలితంగా ముందుగా రూపొందించిన అసలు బడ్జెట్ అంచనా వ్యయం 2020-2021 సంవత్సరానికి ₹30.42 లక్షల కోట్లు ఉండగా సవరించిన అంచనాలలో ₹34.50 లక్షల కోట్లకు పెరిగింది. మేము ఖర్చు విషయంలో కచ్చితంగా వ్యవహరించాము. 2020-21 బడ్జెట్ అంచనాలలో పెట్టుబడి వ్యయం ₹4.12 లక్షల కోట్లు ఉండగలదని అంచనా వేయగా అది 2020-2021 సవరించిన అంచనాలలో ₹4.39 లక్షల కోట్లకు పెరిగింది.

141. 2020-21 సంవత్సరపు సవరించిన అంచనాలలో ఆర్థిక లోటును స్థూలదేశీయోత్పత్తిలో 9.5% శాతానికి అదుపు చేయగలిగాము. ప్రభుత్వ రుణాలు, బహుళార్థక రుణాలు, చిన్న మొత్తాల పొదుపు నిధులు మరియు స్వల్పకాలిక రుణాల ద్వారా సేకరించిన నిధుల వల్ల ఇది సాధ్యమైంది. ఇంకా ₹80,000 కోట్లు అవసరమవుతాయి. వచ్చే 2 నెలల్లో ఈ మొత్తాన్ని మార్కెట్ నుంచి సేకరిస్తాము. ఆర్థిక వ్యవస్థ అవసరమైన రీతిలో పుంజుకోవడానికి 2021-2022 సంవత్సరపు బడ్జెట్ లో రూ. 34.83 లక్షల కోట్లు ఖర్చు కాగలవని అంచనా వేయడం జరిగింది. దానిలో రూ. 5.54 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయం. ఇది 2020-2021సంవత్సరపు బడ్జెట్ అంచనాల కన్నా 34.5% ఎక్కువ. 2021-2022 బడ్జెట్ అంచనాల ప్రకారం ఆర్థిక లోటు స్థూలదేశీయోత్పత్తిలో 6.8% ఉండగలదని అంచనా. వచ్చే సంవత్సరంలో స్థూలంగా మార్కెట్ నుంచి సేకరించే రుణాల మొత్తం దాదాపు రూ. 12 లక్షల కోట్లు ఉండవచ్చు. ఆర్థిక ఏకీకరణ పంథాను విడవకుండా అదే దారిలో కొనసాగాలన్నది మా యోచన. తద్వారా 2025-2026 నాటికి ఆర్థిక లోటు 4.5% కన్నా తక్కువ స్థాయికి చేరాలన్నది మా అభిమతం. పన్నుల వసూళ్ల పెంపు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు మరియు భూమి వంటి ఆస్తుల అమ్మకం ద్వారా ఆర్థిక ఏకీకరణ సాధించగలమని ఆశిస్తున్నాం. ఆర్థిక బిల్లు ద్వారా ఆగంతుక నిధి మొత్తాన్ని రూ. 500 కోట్ల నుంచి రూ. 30,000 కోట్లకు పెంచాలని ప్రతిపాదన .

142. 15వ ఫైనాన్స్ కమిషన్ వెలిబుచ్చిన అభిప్రాయాల మేరకు 2021-2022

సంవత్సరానికి రాష్ట్రాల రుణ సేకరణపై జి ఎస్ డి పి లో 4% సాధారణ పరిమితిని అనుమతిస్తున్నాం. ఆ పరిమితిలో కొంత మొత్తాన్ని ఏటేటా పెరిగే పెట్టుబడి వ్యయంపై ఖర్చుకు కేటాయించాలి. జి ఎస్ డి పి లో 0.5% అదనపు రుణ పరిమితిని షరతులకు లోబడి ఇస్తారు. 15వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రాలు 2023-24 నాటికి జి ఎస్ డి పి లో 3% ఆర్థిక లోటు స్థాయికి చేరగలవని ఆశిస్తున్నాం.

143. జులై 2019-2020లో సమర్పించిన బడ్జెటులో నేను స్టేట్ మెంట్ 27 ద్వారా అదనపు బడ్జెట్ వనరులను ప్రవేశ పెట్టడం జరిగింది. దానిలో భారత ప్రభుత్వ పథకాల కోసం రుణాలు తీసుకున్న ప్రభుత్వ సంస్థల గురించి పేర్కొనడం జరిగింది. ఆ రుణాల చెల్లింపు భారం ప్రభుత్వంపై ఉంటుంది. నేను 2020-2021 బడ్జెట్ లో భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ)కు ప్రభుత్వం ఇచ్చిన రుణాలను చేర్చడం ద్వారా ఆ స్టేట్ మెంట్ పరిమితిని, వ్యాప్తిని విస్తరించడం జరిగింది. ఈ దిశలో మరో అడుగు ముందుకు వేస్తూ ఆహార సబ్సిడీ కోసం ఎఫ్ సి ఐ సంస్థకు ఇస్తున్న ఎన్ ఎస్ ఎస్ ఎఫ్ రుణాన్ని నిలిపివేయాలన్నది నా ప్రతిపాదన. తదనుగుణంగా 2020-21 సంవత్సరపు సవరించిన అంచనాలు మరియు 2021-22 బడ్జెట్ అంచనాలలో బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. అదనపు బడ్జెట్ వనరులకు సంబంధించిన వివరాలు అనుబంధం VIలో ఉన్నాయి.

144. ఎఫ్ ఆర్ బి ఎం చట్టం ప్రకారం ఆర్థిక లోటు 2020-2021 మార్చి 31వ తేదీ నాటికి స్థూలదేశీయోత్పత్తిలో 3 శాతానికి మించరాదని మనకు తెలుసు. ఈ ఏడాది అనుకోని విధంగా మున్నెన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఏర్పడిన పరిస్థితుల ప్రభావం వల్ల ఎఫ్ ఆర్ బి ఎం చట్టంలోని సెక్షన్లు 4(5) మరియు 7(3)(బి) ప్రకారం అతిక్రమణ ప్రకటన సమర్పించవలసిన అవసరం ఏర్పడింది. ఎఫ్ ఆర్ బి ఎం పత్రాలతో పాటు దానిని కూడా సభ ముందుంచుతున్నాను.

145. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు సాధనతో పాటు నేను సూచించిన విధంగా విశాల

పంథా దిశలో సాగడానికి వీలుగా నేను ఎఫ్ ఆర్ బి ఎం చట్టానికి సవరణలు ప్రవేశపెడతాను.

146. 2020 డిసెంబర్ 9వ తేదీన 15వ ఫైనాన్స్ కమిషన్ 2021-2026 వర్తించే విధంగా తన తుది నివేదికను రాష్ట్రపతి గారికి సమర్పించింది. కమిషన్ నివేదికను సంబంధిత యాదస్సుతో ప్రభుత్వం పార్లమెంటు ముందుంచింది. అదే సమయంలో రాష్ట్రాల 41% వాటాను మార్చకుండా ఉంచింది. మనం ఆర్థిక సమాఖ్య భావనకు కట్టుబడి ఉన్నాం. అందువల్ల ఆ సిఫార్సును అమలు చేస్తాం. 14వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం జమ్మూ కాశ్మీర్ కు ఒక రాష్ట్రంగా వాటా వచ్చి ఉండేది. అయితే ఇప్పుడు కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్ మరియు లద్దాక్ లకు నిధులను కేంద్రం సమకూరుస్తుంది. కమిషన్ సిఫార్సు మేరకు నేను కూడా 2021-2022లో 17 రాష్ట్రాలకు రెవెన్యూ లోటు గ్రాంటు కోసం □1,18,452 కోట్లను తీసి ఉంచాను. 2020-2021 సంవత్సరంలో ఈ మొత్తం 14 రాష్ట్రాలకు □74,340 కోట్లు ఉండింది.

ఇక ఇప్పుడు నేను నా ప్రసంగంలో పార్ట్ -బి ని కొనసాగిస్తాను.

## పార్ట్ – బి

147. గౌరవనీయ సభాపతి గారు, ఈనాడు ప్రపంచం విశ్వ మహమ్మారి మన ముందుంచిన తీవ్రమైన సవాలు మరియు దాని తదనంతర పరాఘాతాలను ఎదుర్కొంటున్నది. ఈ విపత్కర కాలంలో ఎన్నో ఆర్థిక వ్యవస్థలు కోలుకొని పుంజుకోవడానికి సంఘర్షణ చేస్తుండగా మన ప్రజలు మన పరిశ్రమ అసాధారణ లాఘవంతో వెనుకకు ఎగిరాయి.

148. నేను ఇదివరకే చెప్పిన విధంగా మహమ్మారి తరువాత ఒక కొత్త ప్రపంచ వ్యవస్థ

ఆవిర్భవిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఆ కొత్త వ్యవస్థలో ఆసియా ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమించనుండగా ఇండియా కీలక భూమికను నిర్వహించగలదు. ఆ కొత్త దృశ్య వివరణలో మన పన్నుల వ్యవస్థ పారదర్శకంగా, సమర్ధవంతంగా ఉండటమే కాక మన దేశంలో పెట్టుబడులను మరియు ఉపాధిని ప్రోత్సహించాలి. అదే సమయంలో మన పన్ను చెల్లింపుదారులపై కనీస భారం వేయాలి.

**இயற்றலும் ஈட்டலுங் காத்தலும் காத்த வகுத்தலும் வல்ல தரசு.**

**- திருக்குறள்385**

***సంపదను సృష్టించడంతో పాటు దానిని సంపాదించి , సంరక్షించి మరియు సమష్టి శ్రేయస్సు కోసం పంపిణీ చేసే వాడే రాజు / పాలకుడు***

-- తిరుక్కురళ్ 385

***ప్రత్యక్ష పన్ను ల ప్రతిపాదనలు***

149. దీనిని దృష్టిలో ఉంచుకొని మన పన్ను చెల్లింపుదారులు మరియు ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చేందుకు మన ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టింది. విశ్వ మహమ్మారికి కొద్ది రోజుల ముందు పెట్టుబడులను ఆకర్షించడానికి కార్పొరేట్ పన్నుల రేటును ప్రపంచంలోనే అతి తక్కువ స్థాయికి తగ్గించాము. డివిడెండ్ పంపిణీ పన్ను కూడా రద్దయ్యింది. రాయితీలు పెంచడం ద్వారా చిన్న పన్నుచెల్లింపుదారులపై పన్ను భారాన్ని తగ్గించడం జరిగింది. 2020లో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసే వారి సంఖ్య నాటకీయంగా పెరిగింది. 2014లో 3.31కోట్ల రిటర్న్ లు దాఖలు కాగా 2020లో వాటి సంఖ్య 6.48 కోట్లకు పెరిగింది.

150. ప్రత్యక్ష పన్నుల పరిపాలనలో ఇటీవల మేము ఫేస్ లెస్ అసెస్మెంట్ మరియు ఫేస్ లెస్ అప్పీల్ విధానాన్ని ప్రవేశపెట్టాము. ఇప్పుడు నేను పన్నుల పరిపాలనను మరింత సరళతరం, అమలుపరచడం మరియు న్యాయ వివాదాలు తగ్గించడం కోసం చర్యలు తీసుకుంటున్నాను.

*వయోవృద్ధులకు ఉపశమనం*

**151.** వయో వృద్ధులందరికీ నా నమస్కారాలు తెలియజేస్తూ నా బడ్జెట్ ప్రతిపాదనలను ప్రారంభిస్తాను. తమకు అవసరమైన మౌలిక సదుపాయాలను కోల్పోయినప్పటికీ,వారంతా మన జాతి నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారు.

**152.** మనం ఇప్పుడు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వత్సరాన్ని జరుపుకుంటున్న తరుణంలో, ఇనుమడించిన బలం, శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగుతున్న దశలో 75సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్కులైన వయో వృద్ధులపై భారాన్ని తగ్గించాల్సి ఉంది. పెన్షన్, ఆదాయంపై వడ్డీ మాత్రమే రాబడిగా కలిగిన వయో వృద్ధులకు ఆదాయంపన్ను రిటర్నుల దాఖలునుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాను. వారి ఆదాయంపై పన్నును వారికి చెల్లింపులు జరిపే బ్యాంకులే మినహాయించుకుంటాయి.

*ఆదాయంపన్ను ప్రక్రియలో కాలవ్యవధి తగ్గింపు*

**153.** గౌరవనీయులైన స్పీకర్ గారూ!,ప్రస్తుతం చేపడుతున్న చర్యల ప్రకారం ఆరోపణలు వచ్చిన కేసుల్లో పన్ను మదింపు ప్రక్రియపై ఆరేళ్ల వరకూ పరిశీలన జరుపుతున్నారు. తీవ్రమైన పన్ను మోసం జరిగిన కేసుల్లో పదేళ్ల వరకూ తిరిగి పరిశీలన జరుపుతున్నారు. దీనితో పన్ను చెల్లింపుదార్లు చాలాకాలం పాటు అనిశ్చిత పరిస్థితిలో ఉండాల్సి వస్తోంది.

**154.** అందువల్ల, పన్ను మధింపుపై తిరిగి పరిశీలన జరిపే కాలవ్యవధిని ఆరేళ్లకు బదులుగా మూడేళ్లకు తగ్గించాలని ప్రతిపాదిస్తున్నాను. తీవ్రమైన మోసాలు జరిగిన కేసుల్లో కూడా, ఒక ఏడాదిలో 50లక్షల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం వరకూ ఆదాయాన్ని దాచి ఉంచినట్టుగా ఆధారాలు ఉన్న పక్షంలో పదేళ్ల కాలం వరకూ పన్ను మధింపు ప్రక్రియని తిరిగి పరిశీలించవచ్చు. ఆదాయంపన్ను శాఖ అత్యున్నత అధికారి అయిన ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆమోదం తర్వాతనే ఆ ప్రక్రియను చేపట్టవచ్చు.

*వివాదాల పరిష్కార కమిటీని ఏర్పాటు చేయడం*

**155.** గౌరవనీయులైన స్పీకర్ గారూ!, ప్రస్తుత పన్ను విధింపు వ్యవస్థను దెబ్బతీస్తున్న వివాదాలను సాధ్యమైనంతవరకూ తగ్గించాలన్నది ప్రభుత్వ సంకల్పంగా ఉంటూ వస్తోంది.

**156.** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న వివాదాలను పరిష్కరించుకునే అవకాశాన్ని పన్ను చెల్లింపుదార్లకు కల్పించేందుకు, వారు తమ సమయాన్ని, వనరులను ఆదాచేసుకునేలా చూసేందుకు ప్రత్యక్ష పన్ను- **వివాద్ సే విశ్వాస్** అనే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకానికి పన్ను చెల్లింపుదార్లనుంచి ప్రతిస్పందన కూడా గతంకంటే ఎంతో బాగుంది. 85కోట్ల రూపాయలకు పైగా విలువైన తమ వివాదాలను ఈ పథకం కింద పరిష్కరించుకునేందుకులక్షా పదివేలమందికిపైగా పన్ను చెల్లింపు దార్లు ముందుకు వచ్చారు.

**157.** చిన్న తరహా పన్ను చెల్లింపుదార్లకు వివాదాలను తగ్గించేందుకు వారికోసం వివాదాల పరిష్కార కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నాను. సామర్థ్యం, పారదర్శకత, జవాబ్దారీతనం లక్ష్యంగా  పరష్కర్తలు ఎవరో తెలియని రీతిలో ముఖ రహితంగా ఈ పరిష్కార ప్రక్రియ జరుగుతుంది. 50లక్షల వరకూ పన్ను చెల్లింపునకు అర్హమైన ఆదాయం, పది లక్షల రూపాయలవరకూ వివాదంతో ముడివడిన ఆదాయం కలిగిన వారెవరైనా సరే,.. వివాదాల పరిష్కారంకోసం ఈ కమిటీని సంప్రదించవచ్చు.

*ముఖ రహిత (ఫేస్ లెస్) ఐ.టి.ఎ.టి.*

**158.** నిబంధనలకు అనుగుణంగా విచక్షణా రహితంగా ప్రక్రియ జరిగేలా పన్ను చెల్లింపును సులభతరం చేసేందుకు, పన్ను చెల్లింపు ప్రక్రియను ముఖరహితంగా నిర్వహించేందుకు మేము కట్టుబడి ఉన్నాం. ముఖ రహితంగా ఆదాయం మధింపు, అప్పీలుప్రక్రియను ప్రభుత్వం ఈ సంవత్సరం ఇప్పటికే ప్రవేశపెట్టింది.

**159.** ఆదాయం పన్ను అప్పీలు ప్రక్రియకు సంబంధించి తదుపరి స్థాయిలో ఆదాయం పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉంటుంది. ఈ ట్రిబ్యునల్ ను కూడా ముఖరహితంగా నిర్వహించేందుకు ప్రస్తుతం ప్రతిపాదిస్తున్నాను. ఇందుకోసం జాతీయ ముఖరహిత ఆదాయంపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ట్రిబ్యునల్.కు, అప్పీలు చేసుకునే వ్యక్తికి మధ్య సమాచారం అంతా ఇకపై ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా ఎలెక్ట్రానిక్ రూపంలో ఉంటుంది. ఒకవేల వ్యక్తిగతమైన హాజరుతో విచారణ జరపాల్సిన అవసరం తలెత్తిన పక్షంలో సదరు ప్రక్రియను వీడియో కాన్ఫరెన్సింగ్ పద్ధతితో నిర్వహిస్తారు.

*ప్రవాస భారతీయులకు (ఎన్.ఆర్.ఐ.లకు) సడలింపు*

**160.** ఎవరైనా ప్రవాస భారతీయులు భారతదేశం తిరిగి వచ్చినపుడు, తమతమ విదేశాలకు చెందిన రిటైర్మెంట్ ఖాతాల్లో ఆదాయానికి సంబంధించి సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. పన్ను విధింపు వ్యవధుల్లో తేడాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తుతుంది. దీనితో విదేశీ పరిధుల్లో భారతీయ పన్నులకు సంబంధించి ప్రయోజనాలు పొందడానికి వారికి ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి రెండు సార్లు పన్ను విధింపు (డబుల్ టాక్సింగ్) కష్టాలనుంచి ఉపశమనం కలిగించేందుకు నేను కొన్ని నిబంధనలను నోటిపై చేయదలుచుకున్నాను.

*లెక్కల తనిఖీ (ఆడిట్)నుంచి మినహాయింపు*

**161.** ప్రస్తుత నిబంధనల ప్రకారం మీ వ్యాపార పరిణామం కోటి రూపాయలు దాటితే మీ లెక్కలను తనిఖీ (ఆడిట్) చేయించవలసి ఉంటుంది. అయితే, 95శాతం లావాదేవీలను డిజిటల్ సాంకేతిక రూపంలో సాగించే వారికి ఈ ఆడిట్ పరిమితిని 5 కోట్ల రూపాయలకు పెంచుతూ 2020 సంవత్సరపు బడ్జెట్లో నేను ప్రతిపాదించాను. డిజిటల్ లావాదేవీలను మరింత ప్రోత్సహిస్తూ, ఆడిట్ బాధ్యతను మరింత తగ్గించే లక్ష్యంతో డిజిటల్ లావాదేవీలు జరిపే వారికి పరిమితిని 5కోట్లనుంచి పది కోట్ల రూపాయలకు పెంచాలని ప్రతిపాదిస్తున్నాను.

*డివిడెండ్.పై ఉపశమనం*

**162.** పెట్టుబడులను ప్రోత్సహించేందుకు గత బడ్జెట్లో డివిడెండ్ పంపిణీ పన్నును (డి.డి.టి.ని) రద్దు చేశాను. వాటాదార్ల (షేర్ హోల్డర్ల) చేతుల్లోనే డివిడెండ్ పై పన్ను విధింపు జరిగేలా చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం, డివిడెండ్ చెల్లింపునకు టి.డి.ఎస్.లోని ఆర్.ఇ.ఐ.టి./ఐ.ఎన్.వి.ఎల్.టి.నుంచి మినహాయింపు లభించేలా ప్రతిపాదిస్తున్నాను. దీనికితోడు,..మందస్తు పన్ను చెల్లింపుకోసం డివిడెండ్ ఆదాయం మొత్తాన్ని అంచనావేసే అవకాశం షేర్ హోల్డర్లకు లేదు. అందువల్ల డివిడెండ్ మొత్తంపై ప్రకటన, లేదా డివిడెండ్ చెల్లింపు తర్వాతనే సదరు డివిడెండ్.పై ముందస్తు పన్ను చెల్లించే అవకాశం కల్పిస్తూ ప్రతిపాదన చేస్తున్నాను. ఇక, విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదార్లకు సంబంధించి తక్కువ ఒప్పందంలోని రేట్ల ప్రకారం పన్ను మినహాయింపు జరిగేలా ప్రతిపాదన చేస్తున్నాను.

*మౌలిక సదుపాయాల రంగంలోకి విదేశీ పెట్టుబడులను రాబట్టడం*

163. మౌలిక సదుపాయాల రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో విదేశీ సారర్వభౌమత్వ సంపద సంస్థల నిధులకు, పెన్షన్ నిధి సంస్థలకు వందశాతం పూర్తి పన్ను మింహాయింపును మేం గత బడ్జెట్లో మంజూరు చేశాం. భారతదేశంలో మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులనుంచి వారికి వచ్చే ఆదాయంపై ఈ మినహాయింపును కొన్ని షరతులకు లోబడి ప్రకటించాం. అయితే, షరతుల్లో కొన్నింటిని నెరవేర్చడానికి కొన్ని విదేశీ నిధి సంస్థలు ఇబ్బందులు పడుతున్నట్టు మేం గుర్తించాం. ఈ పరిస్థితుల్లో ఎక్కువ సంఖ్యలో ఎక్కువ మొత్తంలో విదేశీ నిధి సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టేలా చూసేందుకు కొన్ని షరతులను సడలించాలని ప్రతిపాదిస్తున్నాను. ప్రైవేటు ఫండింగ్.పై నిషేధం, వాణిజ్య కార్యకలాపాలపై ఆంక్షలు, మౌలిక రంగంలో ప్రత్యక్ష పెట్టుబడి వంటి అంశాలకు సంబంధించిన కొన్ని షరతులను సడలించాలని ప్రతిపాదిస్తున్నాను.

164. జీరో కూపన్ బాండ్లను జారీ చేయడం ద్వారా మౌలిక సదుపాయాల రంగానికి నిధులు అందేలా అనుమతించేందుకు చర్యలను ప్రతిపాదిస్తున్నాను. ఇందుకోసం నోటిఫై చేసిన మౌలిక సదుపాయాల రుణ నిధి సంస్థలు జీరో కూపన్ బాండ్ల జారీ ద్వారా నిధులు సేకరించే అవకాశం కల్పిస్తూ ప్రతిపాదన చేస్తున్నాను.

***అందుబాటు ధరల్లో గృహవసతి/అద్దెపై గృహ సదుపాయం***

165. 'అందరికీ గృహవసతి', అందుబాటు ధరల్లో గృహసదుపాయం కల్పించడం వంటి వాటిని ప్రాధాన్యతా రంగాలుగా ఈ ప్రభుత్వం పరిగణిస్తోంది. అందుబాటు ధరలో ఇంటిని కొనుగోలుచేసేందుకు తీసుకునే రుణంలో లక్షన్నర మేరకు అదనపు వడ్డీని మినహాయింపునకు నేను అవకాశం కల్పిస్తున్నాను. ఈ అర్హతా గడువును మరో ఏడాదికి (అంటే, 2022 మార్చ 31వరకూ) పొడిగించాలని ఈ బడ్జెట్లో ప్రతిపాదిస్తున్నాను. అంటే, అందుబాటు ధరల్లో ఇంటి కొనుగోలు కోసం 2022 మార్చి

నెలాఖరు వరకూ తీసుకునే రుణాలకు ఈ లక్షన్నర రూపాయల అదనపు మినహాయింపు అందుబాటులో ఉంటుంది.

**166.** దీనికి తోడుగా, అందుబాటు యోగ్యమైన ఇళ్లు లబ్ధిదారులకు దొరికేలా తగిన సరఫరా వ్యవస్థను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు సంబంధించిన గృహనిర్మాణ పథకాలకోసం టాక్స్ హాలిడే మినహాయింపును 2022 మార్చి నెలాఖరు వరకూ వినియోగించుకోవచ్చని ప్రతిపాదిస్తున్నాను.

**167.** వలస కూలీలు, కార్మికులకోసం అద్దె ప్రాతిపదికపై ఇళ్లను అందించే ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. అద్దె ప్రాతిపదికన నోటిఫై చేసిన గృహనిర్మాణ పథకాలకు పన్ను మినహాయింపును కూడా ప్రతిపాదిస్తున్నాను.

***అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రానికి (ఐ.ఎఫ్.ఎస్.సి.కి) పన్ను ప్రోత్సాహకాలు***

**168.** ఈ ప్రసంగం- ఏ భాగంలో నేను ప్రస్తావించినట్టుగా, ప్రపంచ స్థాయి ఆర్థిక కేంద్రమైన గిఫ్ట్ (జి.ఐ.ఎఫ్.టి.) సిటీలో అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే అందించిన పన్ను ప్రోత్సాహకాలకు అదనంగా,.. విమానాల లీజింగ్ కంపెనీలకు క్యాపిటల్ గెయిన్స్ పై టాక్స్ హాలిడే, విదేశీ లీజుదార్లకు చెల్లించే విమానాల లీజుపై పన్ను మినహాయింపు, ఐ.ఎఫ్.ఎస్.సి.లోకి విదేశీ నిధుల తరలింపుపై పన్ను ప్రోత్సాహకాలు తదితర రాయితీలను ప్రతిపాదిస్తున్నాను. అలాగే, ఐ.ఎఫ్.ఎస్.సి. పరిధిలో ఉండే విదేశీ బ్యాంకుల పెట్టుబడి విభాగాలకు పన్ను మినహాయింపులు ఇవ్వాలని కూడా ప్రతిపాదస్తున్నాను.

***రిటర్నులను ముందస్తుగా దాఖలు చేయడం***

**169.** గౌరవనీయులైన స్పీకర్ గారూ,.. పన్ను చెల్లింపు దారుకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా, వేతన ఆదాయంపై పన్ను వివరాలు, పన్ను చెల్లింపులు,

టి.డి.ఎస్. వంటివి ముందస్తు ఆదాయంపన్ను రిటర్నుల్లో ప్రస్తావించేలా చూస్తున్నాం. రిటర్నులు దాఖలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు లిస్టెడ్ సెక్యూరిటీలనుంచి క్యాపిటల్ గెయిన్స్, డివిడెండ్ ఆదాయం, బ్యాంకులనుంచి, పోస్టాఫీసునుంచి వడ్డీ తదితర వివరాలను కూడా ముందుగానే భర్తీ చేయవచ్చు.

*చిన్న ట్రస్టులకు ఉపశమనం*

**170.** విద్యా సంస్థలు, ఆసుపత్రులు నిర్వహించే చిన్న చిన్న ట్రస్టులపై పన్ను భారం తగ్గించాలని ఆశిస్తున్నాం. ఇప్పటివరకూ ఆలాంటి సంస్థలకు ఒకే రూపంలో మినహాయింపు అమలులో ఉంది. వార్షిక వసూళ్లు కోటి రూపాయలు దాటని సంస్థలకు ఈ మినహాయింపు అమలులో ఉంది. ఈ పరిమతిని ఐదు కోట్ల రూపాయలకు పెంచుతూ ప్రతిపాదన చేస్తున్నాను.

*కార్మిక సంక్షేమం*

**171.** ప్రావిడెంట్ ఫండ్, రిటైర్మెంట్ ఫండ్స్, తదితర సామాజక భద్రతా నిధులకోసం ఉద్యోగుల వాటా సొమ్మును వారి వేతనంనుంచి మినహాయించుకుంటున్న కొన్ని యాజమాన్య సంస్థలు సదరు సొమ్మును సంబంధిత ఖాతాల్లో నిర్దేశిత గడువులోగా జమచేయడం లేదని మా దృష్టికి వచ్చింది. ఫలితంగా ఉద్యోగులు వడ్డీని కోల్పోవడం, లేదా ఆదాయ నష్టం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో యాజమాన్య సంస్థ, లేదా యజమాని ఆర్థికంగా దెబ్బతిన్నపుడు సొమ్మును జమచేయకపోవడంవల్ల ఉద్యోగులు శాశ్వతంగా నష్టపోవలసి వస్తుంది.

**172.** ఉద్యోగుల వాటా సొమ్ము సకాలంలో ఆయా ఖాతాల్లో జమ అయ్యేలా చూసేందుకు తగిన చర్యలు తీసుకున్నాం. యాజమాన్య సంస్థ ఆలస్యంగా జమచేసే

ఉద్యోగుల వాటా సొమ్మును సదరు యాజమాన్య సంస్థలు ఖర్చుగా మినహాయించుకోవడాన్ని అనుమతించబోమని పునరుద్ఘాటిస్తున్నాను.

*స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహకాలు*

**173.** దేశంలో స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించేందుకు వీలుగా,సదరు కంపెనీలు టాక్స్ హాలిడే సదుపాయానికి అర్హత పొందే గడువును మరో ఏడాది పాటు (అంటే 2022 మార్చి నెలాఖరు వరకూ) పెంచాలని ప్రతిపాదిస్తున్నాను. ఈ స్టార్టప్ కంపెనీలకు నిధుల కల్పనలో తగిన ప్రోత్సాహం అందించేందుకు వీలుగా స్టార్టప్.లలో పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ మినహాయిపును మరో ఏడాది (అంటే 2022 మార్చి నెలాఖరు వరకూ) పొడిగించాలని ప్రతిపాదిస్తున్నాను.

*పరోక్ష పన్ను ల ప్రతిపాదనలు*

*వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి.)*

**174.** పరోక్ష పన్నులపై నా ప్రతిపాదనలను గురించి ప్రస్తావించే ముందుగా, వస్తు సేవలపన్ను (జి.ఎస్.టి.) అంచనాల గురించి గౌరవ సభకు వివరిస్తాను. జి.ఎస్.టి. అమలులోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లయింది. జి.ఎస్.టి.ని సరళతరం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. వాటిలో కొన్ని ఈ కింద ప్రస్తావిస్తున్నాను:

i. రిటర్న్సులు లేనపుడు ఎస్.ఎం.ఎస్. ద్వారా దాఖలు,

ii. చిన్న పన్ను చెల్లింపుదార్లకు త్రైమాసిక, నెలసరి చెల్లింపు విధానం,

iii. ఎలెక్ట్రానిక్ ఇన్వాయిస్ వ్యవస్థ,

iv. క్రమబద్ధీకరించిన ఇన్.పుట్ పన్ను ప్రకటన,

v. సవరణకు వీలున్న ముందస్తు జి.ఎస్.టి. రిటర్న్ వివరాలు,

vi. రిటర్న్ దాఖలులో అస్థిరత తొలగింపు.

వస్తు సేవలపన్ను వ్యవస్థ (జి.ఎస్.టి.ఎన్.) సామర్థ్యాని పెంచారు. పన్ను చెల్లింపుదార్లను, నకిలీ బిల్లులు సృష్టించేవారిని గుర్తించేందుకు మేం విశ్లేషణాత్మక పద్ధతులను, కృత్రిమ మేథో పరిజ్ఞాన ప్రక్రియల వినియోగంలోకి తెచ్చాం. వారిపై దాడులు, సోదాలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టాం.

**175.** ఈ చర్యల ఫలితాలే క్షేత్రస్థాయిలోని వాస్తవాలను సూచిస్తున్నాయి. గత కొన్ని నెలల కాలంలోనే మేం రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు సాధించగలిగాం.

**176.** వస్తు సేవలపన్ను మండలి (జి.ఎస్.టి. కౌన్సిల్) కూడా పలు చర్యలు తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించింది. జి.ఎస్.టి.ని మరింత సజావుగా అమలు చేసేందుకు, వ్యత్యాసాలు తొలగించేందుకు శక్తి వంచన లేకుండా ప్రతి చర్యా తీసుకుంటామని, జి.ఎస్.టి. మండలి అధ్యక్ష హోదాలో నేను హామీ ఇస్తున్నాను.

*కస్టమ్స్ సుంకం హేతుబద్ధీకరణ*

**177.** స్వదేశీ తయారీని ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి విలువల వ్యవస్థలో భారత్ స్థానం సంపాదించేలా, మెరుగైన ఎగుమతులు సాధించేలా కృషిచేయడం వంటి జంటలక్ష్యాలతో కస్టమ్స్ సుంకాల విధానం ఉండాలి. ముడి సరకులకు సులభంగా అనుసంధానమై ఉండేలా చూసేందుకు, విలువల జోడింపుతో కూడిన ఉత్పత్తుల ఎగుమతికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

**178.** ఇందుకోసం, కస్టమ్స్ సుంకం వ్యవస్థను ప్రక్షాళన చేయడం గత ఏడాదే ప్రారంభించాం. కాలదోషం పట్టిన 80 మినహాయింపులను ఇప్పటికే తొలగించాం. ప్రక్షాళ ప్రక్రియకు సూచనలు ఇవ్వాలంటూ ఇచ్చిన పిలుపునకు విస్తృతస్థాయిలో ప్రతిస్పందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ ఏడాది మరో 400

మినహాయింపులపై సమీక్షించాలని తాజాగా ప్రతిపాదిస్తున్నాను. ఈ సమీక్షను విస్తృత స్థాయి సంప్రదింపులతో చేపడతాం. ఎలాంటి వక్రీకరణలకు అవకాశంలేని, సవరించిన కస్టమ్స్ సుంకం వ్యవస్థను 2021 అక్టోబరు 1నుంచి అమలులోకి తీసుకువస్తాం. కస్టమ్స్ సుంకానికి సంబంధించి ఏదైనా కొత్త మినహాయింపు ఉన్నా అది ఈ ఏడాది మార్చి నెలాఖరువరకూ చెల్లుబాటులో ఉంటుందని ప్రతిపాదిస్తున్నాను. జారీ అయిన తేదీనుంచి తదుపరి రెండేళ్లవరకూ ఇది అమలులో ఉంటుంది.

***ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమ, మొబైల్ ఫోన్ పరిశ్రమ***

**179.** స్వదేశీ ఎలెక్ట్రానిక్ వస్తువుల తయారీ రంగం వేగంగా విస్తరిస్తోంది. మొబైల్ ఫోన్లు, చార్జర్లు వంటి వస్తువులను మనం ఇపుడు విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. స్వదేశీ తయారీ ఉత్పాదనలకు మరింత విలువను జోడించేందుకు మొబైల్ చార్జర్లు, మొబైల్ ఫోన్ల విడిభాగాలపై కస్టమ్స్ మినహాయింపులను ఉపసంహరించుకుంటున్నాం. కొన్ని మొబైల్ విడిభాగాలపై ఇదివరకు సున్నా రేటున్న సుంకాన్ని 2.5శాతం వరకు స్వల్పంగా పెంతున్నాం.

***ఇనుము, ఉక్కు***

**180.** ఇటీవల ఇనుము, ఉక్కు ధరలు పెరగడంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎం.ఎస్.ఎం.ఇ.లు) ఇతర వినియోగ పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అందువల్ల మిశ్రమ లోహాలు, మిశ్రమేతర లోహాలు, స్టెయిన్ లెస్ స్టీల్. వంటి వాటితో తయారైన ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకాన్ని ఏకరూపంగా 7.5శాతం వరకూ తగ్గిస్తున్నాం. లోహాలను రిసైక్లింగ్ చేసే సంస్థలకు, ఎక్కువగా ఎం.ఎస్.ఎం.ఇ.లకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఉక్కు రద్దీపై సుంకాన్ని మినహాయిస్తున్నాను. 2022 మార్చి నెలాఖరు వరకూ వర్తించేలా ఈ నిర్ణయం తీసుకున్నాను. కొన్ని ఉక్కు

ఉత్పాదనలపై యాంటీ డంపింగ్ సుంకాన్నీ (ఎ.డి.డి.ని), కౌంటర్ వీలింగ్ సుంకాన్ని (సి.వి.డి.ని) కూడా ఎత్తివేస్తున్నాను. రాగి లోహాన్ని రీసైక్లింగ్ చేసే పరిశ్రమలకు ఉపశమనం కలిగించేందుకు రాగి రద్దీపై సుంకాన్ని 5శాతంనుంచి 2.5శాతానికి తగ్గిస్తున్నాను.

*జౌళి*

**181.** జవుళి రంగం ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన పాత్ర పోషిస్తోంది. చేతితో తయారీ జవుళి ఉత్పాదనల ముడి సరుకులపై సుంకాలను హేతుబద్ధం చేయలవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం మేం నైలాన్ వ్యవస్థను పాలియెస్టర్, ఇతర మానవ తయారీ నూలు వస్తువుల వ్యవస్థతో సమానంగా పరిగణిస్తున్నాం. కాప్రోలాక్టమ్, నైలాన్ చిప్స్, నైలాన్ ఫైబర్, నూలు వంటి వాటిపై మౌలిక కస్టమ్స్ సుంకాన్ని (బి.సి.డి.ని) ఏక రూపంగా 5శాతానికి తగ్గిస్తున్నాం. ఈ చర్య జవుళి పరిశ్రమకు, ఎం.ఎస్.ఎం.ఇ.లకు ప్రోత్సాహకంగా ఉండటంతోపాటుగా ఎగుమతులకు కూడా ఎంతగానో దోహదపడుతుంది.

*రసాయనాలు*

**182.** రసాయనాలపై స్వదేశీ విలువల జోడింపును ప్రోత్సహించేందుకు, అస్థితరతను తొలగించేందుకు వాటిపై క్రమాంకణ కస్టమ్స్ సుంకం రేట్ల అమలు చేస్తున్నాం. అస్థిరతరను తొలగించేందుకు ఇతర సరకులతో పాటుగా, నాప్తాపై కూడా కస్టమ్స్ సుంకాన్ని 2.5శాతానికి తగ్గిస్తున్నాం.

*బంగారం, వెండి*

**183.** బంగారం, వెండిపై మౌలిక కస్టమ్స్ సుంకం ప్రస్తుతం 12.5శాతంగా ఉంటోంది. 2019లో ఈ సుంకాన్ని 10శాతంనుంచి పెంచినప్పటినుంచి బంగారం, వెండి వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయి. వీటి ధరలను గతంలో స్థాయికి సమీపంగా తెచ్చేందుకు బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని హేతుబద్ధం చేస్తున్నాం.

***పునరుత్పాదక విద్యుత్తు***

**184.** సౌరశక్తి భారతదేశానికి ఎంతో ఆశావహమైన రంగంగా నా ప్రసంగం-ఎవిభాగంలో పేర్కొన్నాను. సౌరశక్తి రంగంలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించుకునేందుకు సోలార్ బ్యాటరీలు, సోలార్ ప్యానెళ్ల దశలవారీ తయారీకోసం ప్రణాళికను నోటిపై చేయాలని సంకల్పించాం. స్వదేశీ ఉత్పాదనల తయారీకి ప్రోత్సాహం కల్పించేందుకు సోలార్ ఇన్వర్టర్లపై సుంకాన్ని ప్రస్తుతం 5శాతంనుంచి 20శాతానికి, సౌర దీపాలపై (సోలార్ లాంతర్లపై) సుంకాన్ని 5శాతంనుంచి 15శాతానికి పెంచుతున్నాం.

***యంత్ర (క్యాపిటల్ ) పరికర సామగ్రి, మోటారు వాహనాల విడిభాగాలు***

**185.** స్వదేశీ రంగంలో భారీ యంత్ర (క్యాపిటల్) పరికర సామగ్రి తయారీ సామర్థ్యం పెంపొందించుకోవడానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన సుంకం రేటు వ్యవస్థపై భవిష్యత్తులో సమగ్రంగా సమీక్ష జరుపుతాం. అయితే, కొన్ని వస్తువులపై సుంకాన్ని మాత్రం మేం సత్వరం సవరిస్తున్నాం. భారీ స్థాయి సొరంగాలు తవ్వే టన్నెల్ బోరింగ్ యంత్రంపై మినహాయింపుల ఉపసంహరణకు ప్రతిపాదిస్తున్నాం. దీనితో టన్నెల్ బోరింగ్ యంత్రంపై ఇక 7.5శాతం కస్టమ్స్ సుంకం; యంత్రం విడిభాగాలపై 2.5శాతం.సుంకం విధింపు ఉంటుంది. కొన్ని ఆటోమొబైల్ విడిభాగాలపై కస్టమ్స్ సుంకాన్ని 15శాతానికి అంటే సాధారణ రేటు స్థాయికి పెంచుతున్నాం.

*ఎం.ఎస్.ఎం.ఇ. ఉత్పాదనలు*

**186.** ఎం.ఎస్.ఎం.ఇల ప్రయోజనం కోసం మేం కొన్ని మార్పులను ప్రతిపాదిస్తున్నాం. స్టీల్ స్క్రూలు, ప్లాస్టిక్ బిల్డర్ వేర్ పరికరాలపై సుంకాన్ని పది శాతంనుంచి 15శాతానికి హెచ్చిస్తున్నాం. రొయ్యలకు అందించే ఆహారం (ఫీడ్.పై) ఇదివరకు 5శాతం ఉన్న కస్టమ్స్ సుంకాన్ని 15శాతానికి పెంచుతున్నాం. దుస్తులు, తోళ్లు, చేతిపని వస్తువులు వంటి వాటిని ఎగుమతికి ప్రోత్సాహకాలు అందించేందుకు వీలుగా, సుంకంలేని వస్తువుల దిగుమతికి మినహాయింపు వ్యవస్థను హేతుబద్ధం చేస్తున్నాం. వీటిలో చాలావరకు ఉత్పాదనలను మన ఎం.ఎస్.ఎం.ఇ.లే స్వదేశీయంగా తయారు చేస్తున్నాయి. కొన్ని రకాల తోళ్ల దిగుమతులపై మినహాయింపుల ఉపసంహరించుకుంటున్నాం. వాటిలో ఎక్కువ వస్తువులను స్వదేశీయంగా మంచి నాణ్యతతో, మంచి పరిమాణంలో ఎం.ఎస్.ఎం.ఇ.లే తయారు చేస్తున్నందున వాటిని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నాం. దేశీయంగా జెమ్స్ ప్రాసెసింగ్ ప్రక్రియను ప్రోత్సహించేందుకు సింథటిక్స్ జెమ్ స్టోన్స్ పై కస్టమ్స్ సుంకాన్ని కూడా పెంచుతున్నాం.

*వ్యవసాయ ఉత్పాదనలు*

**187.** రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా, నూలుపై కస్టమ్స్ సుంకాన్ని సున్నా నుంచి పది శాతానికి పెంచుతున్నాం. ముడి పట్టుపై, పట్టు దారంపై సుంకాన్ని 10నుంచి 15శాతానికి పెంచుతున్నాం. తుదిదశలో వినియోగం ప్రాతిపదికన డీ-నేచర్డ్ ఇథైల్ ఆల్కహాలుపై ఇచ్చే రాయితీని కూడా ఉపసంహరించుకుంటున్నాం. మొక్కజొన్న తవుడు, వరి తవుడు గానుగ చెక్క, జంతువులకు ఇచ్చే ఆహార వస్తువులపై క్రమాకణం చేసిన సుంకాన్ని ఏకరూపంగా అమలు చేస్తున్నాం.

**188.** మరింత వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యంగా దేశంలోని వ్యవసాయ మౌలిక సదుపాయాల వ్యవస్థను సత్వరం మెరుగుపరచవలసిన అవసరం ఉంది. వ్యవసాయ ఉత్పాదనలను సమర్థవంతంగా రక్షించి, వాటిని శుద్ధి చేసేందుకు కూడా వ్యవసాయ మౌలిక సదుపాయాల వ్యవస్థను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. రైతులకు ఫలసాయం కూడా పెరిగేలా ఈ చర్యలు దోహదపడతాయి. ఈ లక్ష్య సాధనకోసం కొన్ని వస్తువులపై వ్యవసాయ మౌలిక సదుపాయాల, అభివృద్ధి సుంకం విధింపునకు ప్రతిపాదన చేస్తున్నాను.ఈ సుంకం విధింపుతో వినియోగదారులపై అదనపు భారం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నాం.

*హేతుబద్ధీకరణ ప్రక్రియలు, సరళీకరణ*

**189.** సుంకాలను న్యాయబద్ధంగా వర్తింప జేసేందుకు యాంటీ డంపింగ్ డ్యూటీ (ఎ.డి.డి.), కౌంటర్ వీలింగ్ డ్యూటీ (సి.వి.డి.)ల నిబంధనల్లో కొన్ని మార్పులు చేయాలని ప్రతిపాదిస్తున్నాం. కస్టమ్స్ దర్యాప్తులను పూర్తి చేసేందుకు నిర్దిష్టమైన గడువును నిర్దేశిస్తున్నాం. కస్టమ్స్ సుంకాల విధింపుపై సత్వర ఫలితాలనిచ్చే అనేక చర్యలు గత ఏడాదిలో తీసుకున్నాం. ఇందులో భాగంగా మానవ ప్రమేయం లేని ముఖ రహిత, కాగిత రహిత చర్యలు. చేతితో తాకాల్సిన అవసరంలేని చర్యలు చేపట్టాం. సుంకాలకు సంబంధించి ఆవిర్భావ నిబంధనల అమలుకు కొత్త ప్రక్రియకోసం గత ఏడాది సెప్టెంబరు నెలనుంచి చర్యలు తీసుకున్నాం. పన్ను వ్యవస్థ దుర్వినియోగానికి ఆస్కారం లేని తనిఖీ వ్యవస్థను ఏర్పాటుకు ఈ చర్యలు దోహదపడ్డాయి.

**190.** ప్రత్యక్ష, పరోక్ష పన్నుల మార్పులకు సంబంధించి ప్రతిపాదించిన ప్రత్యేక వివరాల జాబితాను నా బడ్జెట్ ప్రసంగం అనుబంధంలో పొందుపరిచాం.

**191.** మిస్టర్ స్పీకర్ సర్,..! ఈ మాటలతో నేను నా బడ్జెట్ ను గౌరవనీయ సభకు సిఫార్సు చేస్తున్నాను.

**<u>బడ్జెట్ ప్రసంగపు ఎ- భాగానికి అనుబంధం</u>**

**అనుబంధం-I**

**ఆరోగ్యం, సంక్షేమం - వ్యయం**

*(రూ. కోట్లలో)*

| మంత్రిత్వ శాఖ/విభాగం | వాస్తవ లెక్కలు 2019-20 | బి.ఇ. 2020-21 | బి.ఇ. 2021-22 |
|---|---|---|---|
| **ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాక** | 62,397 | 65,012 | 71,269 |
| **ఆరోగ్య పరిశోధనాశాఖ** | 1,934 | 2,100 | 2,663 |
| **ఆయుష్(AYUSH) మంత్రిత్వ శాఖ** | 1,784 | 2,122 | 2,970 |
| **కోవిడ్- ప్రత్యేక ఏర్పాట్లు** | | | |
| వ్యాక్సినేషన్ | | | 35,000 |
| **తాగునీరు, పారిశుధ్య శాఖ** | 18,264 | 21,518 | 60,030 |
| పౌష్టికాహారం | 1,880 | 3,700 | 2,700 |
| నీరు, పారిశుద్ధ్యం కోసం ఎఫ్.సి. గ్రాంట్లు | | | 36,022 |
| ఆరోగ్యం-ఎఫ్.సి. గ్రాంట్లు | | | 13,192 |
| **మొత్తం** | **86,259** | **94,452** | **2,23,846** |

**అనుబంధం-II**

*ఫ్లాగ్.షిప్ పథకాలు: రోడ్లు, రహదారులు*

ప్రధాన ఎక్స్ ప్రెస్ వేలు/కారిడార్లు

- ఢిల్లీ-ముంబై ఎక్స్ ప్రెస్ వే : మిగిలిన 260 కిలో మీటర్లకు ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా మంజూరు.
- బెంగళూరు - చెన్నై ఎక్స్ ప్రెస్ వే: 278 కిలో మీటర్లకు మంజూరు ప్రక్రియ ప్రస్తుత సంవత్సరంలోనే మొదలవుతుంది. 2021-22లో నిర్మాణం మొదలవుతుంది.
- ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనమిక్ కారిడార్: 210 కిలో మీటర్ల కారిడార్ ప్రక్రియ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదలవుతుంది. 2021-22లో నిర్మాణం ప్రారంభమవుతుంది.
- కాన్పూర్-లక్నో ఎక్స్ ప్రెస్ వే: 27వ జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా 63 కిలో మీటర్ల ఎక్స్ ప్రెస్ వే పని 2021-22లో మొదలవుతుంది.
- చెన్నై-సేలం కారిడార్: 277 కిలో మీటర్ల ఎక్స్ ప్రెస్ వే పని మంజూరవుతుంది 2021-22లో నిర్మాణం మొదలవుతుంది.
- రాజ్.పూర్-విశాఖపట్నం: చండీగఢ్, ఒడిశా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ ద్వారా 464 కిలో మీటర్లు. ఈ సంవత్సరంలోనే పని మంజూరవుతుంది. 2021-22లో నిర్మాణం మొదలవుతుంది.
- అమృత్ సర్-జామ్ నదర్: 2021-22లో నిర్మాణం మొదలవుతుంది.
- ఢిల్లీ-కత్రా: 2021-22లో నిర్మాణం మొదలవుతుంది.

*నాలుగు వరుసలు, ఆరు వరుసలతో నిర్మించే కొత్త రహదారులన్నింటిలోనూ స్పీడ్ రాడార్లు, సందేశాల గుర్తింపు బోర్డులతో కూడిన అధునాతన ట్రాఫిక్ నిర్వహణా వ్యవస్థను, జి.పి.ఎస్. తో అనుసంధానమైన రికవరీ వ్యాన్లను ఏర్పాటు చేస్తారు.*

## అనుబంధం-III

**పెట్టుబడుల ఉపసంహారణ ప్రధానాంశాలు/ఉపసంహారణపై వ్యూహాత్మక విధానం..**

**లక్ష్యాలు**

**a)** ఆర్థిక సంస్థలతో పాటుగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉనికిని కనీస స్థాయికి తగ్గించడం. పెట్టుబడికోసం ప్రైవేటు రంగానికి కొత్త అవకాశం కల్పించడం.

**b)** పెట్టుబడుల ఉపసంహారణ అనంతరం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సి.పి.ఎస్.ఇ.ల), ఆర్థిక సంస్థల ఆర్థిక ప్రగతి ప్రక్రియను,.. ప్రైవేటు పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమమైన నిర్వహణ పద్ధతులతో నిర్వహిస్తారు. ఈ చర్యలతో ఆర్థిక వృద్ధితోపాటు, కొత్త ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుంది.

**c)** ప్రభుత్వం చేపట్టే పలు రకాల సామాజిక రంగ కార్యకలాపాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించేందుకు పెట్టుబడుల ఉపసంహారణ వీలు కలిగిస్తుంది.

**విధాన అంశాలు**

**a)** ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు, ప్రభుత్వ రంగంలోని బ్యాంకులకు, ప్రభుత్వ రంగంలోని బీమా కంపెనీలకు ఈ విధానం వర్తిస్తుంది.

**b)** వివిధ రంగాలను వ్యూహాత్మక, వ్యూహాత్మకేతర రంగాలుగా వర్గీకరిస్తారు.

**c)** వ్యూహాత్మక రంగాలుగా వర్గీకరించినవి ఇవీ:

**i)** అణుశక్తి,,అంతరిక్ష పరిశోధన, రక్షణ రంగం

**ii)** రవాణా, టెలికమ్యూనికేషన్లు

**iii)** విద్యుత్తు, పెట్రోలియం, బొగ్గు, ఇతర ఖనిజ వనరులు

**iv)** బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవలు

**d)** వ్యూహాత్మక రంగాల్లో ప్రభుత్వ రంగ సంస్థల ఉనికి కనీస స్థాయిలో ఉంటుంది. వ్యూహాత్మక రంగాల్లో మిగిలిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడమో, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు అనుబంధంగా నడపడమో, విలీనం చేయడమో, మూసివేయడమో చేస్తారు.

**e)** ఇక వ్యూహాత్మికేతర రంగాల్లోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తారు. లేదా మూసివేస్తారు.

## అనుబంధం-IV

### వ్యవసాయ ఉత్పాదనలు - కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.)పై కొనుగోళ్లు

| త్సరం | గోధుమలు | | వరి | | ప్రత్తి | | జనపనార |
|---|---|---|---|---|---|---|---|
| | ం.ఎస్.పి. విలువ (రూ. కోట్లలో) | డిన రైతుల సంఖ్య లో) | ఎం.ఎస్.పి. విలువ (`రూ. కోట్లలో ) | పడిన రైతుల సంఖ్య (లక్షల్లో) | ం.ఎస్.పి. విలువ (`రూ. కోట్లలో ) | డిన రైతుల య (లక్షల్లో) | స.పి. విలువ (`రూ. కోట్లలో ) |
| -11 | 24764.3 | NA | 52573.04 | NA | - | - | - |
| -12 | 33152 | NA | 58084.48 | NA | 14 | 0.02 | 47.7 |
| -13 | 49020.18 | NA | 65039.28 | NA | 4797 | 7.3 | 140.19 |
| -14 | 33874.20 | NA | 63927.65 | NA | 90 | 0.14 | 53.98. |
| -15 | 39232.20 | NA | 66948.00 | NA | 18506 | 29.5 | 6.56 |
| -16 | 40727.60 | NA | 73981.90 | 73.08 | 1825 | 1.91 | - |
| -17 | 35015.53 | 20.47 | 85802.73 | 76.85 | - | - | 28.79 |
| -18 | 50089.00 | 31.87 | 90397.86 | 72.31 | 898 | 0.88 | 172.16 |
| -19 | 6204.33 | 38.77 | 116839.47 | 96.94 | 2976 | 2.38 | 66.79 |
| -20 | 62802.88 | 35.57 | 141928.08 | 124.59 | 28500 | 21.5 | 56.24 |
| -21 | 75059.60 | 43.36 | 172752** | 154** | 25974* | 18.26* | 2.99 |
| .01.21 వరకూ; **అంచనా విలువ | | | | | | | |

*NA= (నాట్ అవైలబుల్) అందుబాటులో లేదు.*

## అనుబంధం-V

### *జాతీయ విద్యా విధానం (ఎస్.ఇ.పి.)లో భాగంగా తీసుకునే చర్యలు*

- జాతీయ వృత్తిపరమైన ఉపాధ్యాయుల ప్రమాణాల-ఎన్.పి.ఎస్.టి. పేరిట పాఠశాలల ఉపాధ్యాయులందరికీ నిర్దిష్టమైన ప్రమాణాలు రూపొందించడం. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల వ్యవస్థలో పనిచేసే 92లక్షల మంది ఉపాధ్యాయుల సామర్థ్యాలను ఈ ప్రమాణాలు పెంపొందిస్తాయి.
- ఆటబొమ్మలు వినోద వ్యక్తీకరణమైనవే అయినా, అధ్యయానికి కూడా ఉపకరించే సాధనాలు. ఆటబొమ్మల ప్రాతిపదికన వినూత్నమైన స్వదేశీ విద్యాబోధనా విధానానికి పాఠశాల విద్యాబోధనా వ్యవస్థలోని అన్ని స్థాయిల్లో రూపకల్పన చేస్తారు. దీనితో తరగతిలో అధ్యయనం కేవలం మూస పద్ధతిలోకాక, వినోదపూర్వకమైన అనుభవంగా ఉంటుంది.
- జాతీయ డిజిటల్ విద్యా నిర్మాణ వ్యవస్థ (ఎన్.డి.ఇ.ఎ.ఆర్.)ను ఏర్పాటు చేస్తాం. తద్వారా బోధనా, అధ్యయ విధానాలకేకాక, కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల విద్యా ప్రణాళిక, పరిపాలన కార్యకలాపాలకు కూడా ఈ డిజిటల్ విద్యా నిర్మాణ వ్యవస్థ దోహదపడుతుంది. డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి, పరస్పర నిర్వహణకు వీలుకలిగించే విభిన్న వ్యవస్థకు తగిన సానుకూల వాతావరణాన్ని ఇది సృష్టిస్తుంది. దీని వల్ల భాగస్వామ్య వర్గాలన్నింటికీ ప్రత్యేకించి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు తగిన స్వయంప్రతిత్తి కూడా సమకూరుతుంది.
- వినికిడి శక్తి లోపించిన విద్యార్థుల ప్రయోజనాలకోసం దేశవ్యాప్తంగా భారతీయ సంజ్ఞా భాషలను ప్రమాణ బద్ధం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థులు ఆయా భాషలను వినియోగించుకోవడానికి వీలుగా జాతీయ పాఠ్య ప్రణాళిను కూడా ప్రభుత్వం రూపొందిస్తుంది.

- దేశంలో పెద్ద సంఖ్యలో సీనియర్ ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు ఉన్నారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా ప్రేరణ, మార్గదర్శనం కల్పించేందుకు సీనియర్ ఉపాధ్యాయులను వినియోగిస్తారు. వివిధ పాఠ్యాంశాలు, సిద్ధాంతాలు, బోధనా పద్ధతులపై క్రమం తప్పకుండా ఆన్ లైన్, ఆఫ్.లైన్ ద్వారా ఈ మార్గదర్శకత్వాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటాం.
- విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను కూడా ఇకపై విభిన్న పద్ధతుల్లో మథింపు చేస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిని కాకుండా విభిన్నమైన విధానాన్ని అనుసరిస్తారు. చిన్నారుల విభిన్నమైన బలాలను, సామర్థ్యాలను గుర్తించేందుకు ప్రయత్నం జరుగుతుంది. ఇందుకోసం సంపూర్ణ స్థాయిలోని ప్రగతి నివేదికా కార్డును రూపొందించారు. వారి బలాలు, సామర్థ్యాలు, ఆసక్తి, వారు దృష్టిని కేంద్రీకరించే అంశాలు వంటి వాటిపై సమాచారం అందించడమే కాక, గరిష్టస్థాయిలో వారు రాణించగలిగే అధ్యయన అంశాలను గుర్తించడం ద్వారా తోడ్పాటు కూడా లభిస్తుంది.
- విద్యార్థులకు ఎక్కువ వనరులు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటారు. వయోజన విద్యా రంగానికి పూర్తిగా వర్తించే ఆన్ లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉంచే పద్ధతులను ప్రవేశపెడతారు.
- ఈ సంవత్సరంలో కోవిడ్-19 ప్రభావం ఉన్నప్పటికీ, 30 లక్షల మందికిపైగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు డిజిటల్ పద్ధతిలో శిక్షణ అందించాం. ఈ ప్రక్రియను మరింత ముందు తీసుకెళ్తూ, 2021-22లో 56లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తాం. నిష్ఠా (NISTHA) పథకం కింద వారికి ఈ శిక్షణ అదించ బోతున్నాం.
- పరీక్షల కారణంగా ఎదురయ్యే ఒత్తిడినుంచి విద్యార్థులకు ఉపశమనం కల్గించేందుకు ప్రధానమంత్రి గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం బోర్డు పరీక్షలకు

